**రిపోర్టర్లు కావలెను**

**కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక**

సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

**Cell: 9866584957**

వాయిస్ **కందనవోలు**

VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక



ANDHRARRADESH : KURNOOL NANDYALA ,ANANTHAPURAM,SATHYASAI,YSR KADAPA,ANNAMAYYA CHITTOOR,"TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI"KRISHNA "NTR DISTRICT Eluru,"VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA : MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT,HYDERABAD RANGA REDDY DISTRICT

ప్రచురణ : కర్నూలు, శనివారం 14-02-2026 సంపుటి : 07 సంచిక : 226 పేజీలు : 8 వెల : రూ 4-00

# రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునే పీఎం రాహత్.. ప్రారంభించిన ప్రధాని



ఢిల్లీ: ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది.పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ నగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# నేడు ఎపి అసెంబ్లీలో బడ్జెట్

## బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి కేశవ్



అమరావతి,ఫిబ్రవరి 13 : 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను శనివారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి ముందు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ లాంఛనంగా బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీలో ఉదయం 11:15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్ట నున్నారు. బడ్జెట్ మొత్తం దాదాపు రూ.3.45-3.50 లక్షల కోట్లు ఉండే అవకాశముందని అంచనాలున్నాయి.. అయితే, బడ్జెట్‌కు ముందే.. అంటే రేపు ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షనత ఏపీ కేబినెట్ సమావేశం జరగనుంది.. ఈ సమావేశంలో ఏపీ బడ్జెట్2026-27కు ఆమోదముద్ర వేయనుంది మంత్రివర్గం.. ఆ తర్వాత ఉదయం 11.10 గంటలకు ఏపీ అసెంబ్లీ ప్రారంభం కానుండగా.. 11.15కి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసన సభలో బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు.. శాసన మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశపెట్టే అవకాశం ఉంది.. ఏపీ బ్జడెట్ 2026-27 అభివృద్ధి, నంక్షేమ, మరియు ఎన్నికల హామీలను ప్రధానంగా దృష్టిపెట్టుకుని రూపొందించినట్లుగా తెలుస్తోంది.. ఈ బ్జడెట్‌లో అభివృద్ధి, సంక్షేమం, రైతు, మహిళల సంక్షేమం ప్రధానంగా ప్రాధాన్యం పొందనుంది. 'సూపర్ సిక్స్' హామీలలో ఇప్పటికే నాలుగు అమలు చేస్తున్నారు. వ్యయ ప్రాధాన్యత రంగాలకు భారీ నిధులు కేటాయించబోతుంది ప్రభుత్వం.. ఇక, రేపు మధ్యాహ్నం 12.50 కి వ్యవసాయ ప్రత్యేక పద్దును అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు.. శాసన మండలిలో వ్యవసాయ పద్దును మంత్రి నారాయణ ప్రవేశపెట్టబోతున్నారు..

# మున్సిపల్ ఎన్నికలు..

## సత్తా చాటిన హస్తం పార్టీ

హైదరాబాద్, ఫిబ్రవరి 13: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116




మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్‌ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. స్వాతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 38 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం.

# జగన్ ఐదేళ్ల పాలన ఓ విధ్వంసం

**అసెంబ్లీలో ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారు**

**20 నెలల కూటమి పాలనలో అభివృద్ధికి పెద్దపీట**

**రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పాటు**

**రాజధాని రైతుల త్యాగం మరువలేనిది**

**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో చంద్రబాబు**



అమరావతి,ఫిబ్రవరి13 వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలోని ఐదేళ్లు జరిగింది మామూలు విధ్వంసం కాదని ఆరోపించారు. తనలాంటి వాళ్లు ఎంతో మంది నాడు కనీళ్లు పెట్టుకున్నారంటే వైసీపీ పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. శుక్రవారం ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం చంద్రబాబు సాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చట్టసభ అనేది ప్రజా దేవాలయమన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించామని తెలిపారు. సభలోని సభ్యులకంటే.. మాక్ అసెంబ్లీలోని విద్యార్థులే చక్కగా ప్రసంగించారని కొనియాడారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ అనుచిత వ్యాఖ్యలకు నమూనాగా ఉండేదన్నారు. అసెంబ్లీలో తనకు జరిగిన అవమానానికి నాడు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. 2019-2024 మధ్య తనలా కన్నీళ్లు పెట్టుకున్న వారెందరో ఉన్నారని ప్రస్తావించారాయన. కూటమి ప్రభుత్వ హయాంలో 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మనం ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి చేసి ఎ÷-లాట్లు ఇస్తామని చెప్పామని తెలిపారు. నోటీసులివ్వకుండా నన్ను అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. నాడు మమ్మల్ని అడ్డుకున్న వాళ్లు.. నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తుంటారని.. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో తమను గెలిపించారని తెలిపారు. పెన్షన్ల కోసం ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏదీ లేదని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలో 1,000 ఏసీ బస్సులను తీసుకొస్తున్నామన్నారు. 20 నెలల్లో ఇంత చేయగలిగామా.! అని ఆశ్చర్యపోయేలా అందరూ సహకరించారని తెలిపారు. విభజన జరిగడం వల్ల రాష్ట్రానికి కొంత మేర నష్టం వాటిల్లిందని ప్రస్తావించారు. నాడు ఏ వైపూ తాను సపోర్టు చేయకుండా తటస్థంగా ఉన్నానని వివరించారు. 2014-2019 మధ్య ఏడాదిలోనే అసెంబ్లీ కట్టామని.. ఇక్కడ అసెంబ్లీ రావడానికి కారణం 29వేల మంది రైతులు 33 వేల ఎకారాల భూమిని ఇచ్చారని తెలిపారు. వారికి పైసా కూడా ఇవ్వలేకపోయామన్నారు. అయితే అదే టెంపో కంటిన్యూ అయి ఉంటే రికవర్ అయ్యేవాళ్లమని చెప్పుకొచ్చారు. నాడు ముగ్గురు కలిసి పోటీ చేశామని.. కేంద్రం కూడా భాధ్యత తీసుకోవాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. 'రాష్ట్రంలో వైసీపీ హయాంలోని విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు ఇచ్చాం. సంక్షేమంలో ఎవ్వరూ ఊహించని విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద డీబిటీ ప్రోగ్రాం చేస్తున్నాం. రూ.2700 కోట్లు నెలకు ఈ పథకం కింద ఇస్తున్నాం. బకాయిలు కూడా ఇచ్చాం. పిల్లలందరికి తల్లికి వందనం పథకం కింద రూ.10,700 కోట్లు ఇచ్చాం. స్త్రీశక్తి ద్వారా సుమారు 443 కోట్ల మంది ప్రయాణం చేశారు. ఈ విషయంలో ఆర్టీసీని అభినందిస్తున్నా. ఈ ప్రోగ్రాం సక్సెస్ మాత్రమే కాదు.. ప్రభుత్వానికీ మంచి పేరు తెచ్చింది. త్వరలో మరో వెయ్యి ఏసీ బస్సులు తెస్తాం. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేల నగదును రైతుల అకౌంట్లలో వేస్తాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇకపోతే ప్రతిపక్ష పార్టీ నేత రోడ్డుపైకి వస్తున్నాడంటే ఏం జరుగుతుందోననే భయం ప్రజల్లో నెలకుంటోందన్నారు. ఎక్కడికి వెళ్లినా దౌర్జన్యం, రోడ్డంతా బ్లాక్ చేయడం వంటివి చేస్తున్నారు.

## ఫీజు బకాయిలపై మండలిలో




**బకాయిలపై అధికార, విపక్షాల పరస్పర విమర్శలు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ విపక్ష నేత బొత్స**

**బొత్స తీరును తప్పు పట్టిన మంత్రి లోకేశ్**

**నిరసనగా వైసిపి సభ్యుల వాకౌట్**



అమరావతి,ఫిబ్రవరి13 ఫీజు బకాయిలపై మండలిలో వాడీవేడి చర్చ సాగింది. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరగింది. బకాయిలు చెల్లిచడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ విపక్ష వైసిపి సభ నుంచి వాకౌట్ చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అనత్యాలు మాట్లాడుతుందంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్‌అయ్యారు. తమకు వాకౌట్ చేయటం ఫ్యాషన్ అని కొందరు మాట్లాడుతున్నారని.. అది ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెప్తే వినాలని.. అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రశ్నకి ప్రభుత్వం నుంచి సరైన సమాధ్యానం రాకాపోవడంతో సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ అయ్యారు. మండలిలో వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ 'రూ.8500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయి. ఇప్పటికి కేవలం రూ.700 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ.7800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటి బకాయిలు అప్పుడే చెల్లించారు. కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టింది' అని అన్నారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ?'అసలు మేం బకాయిలు పెట్టలేదని వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్తున్నారు. ఏ క్వార్టర్ కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అవాస్తవం. ఇప్పటి వరకు రూ.1859 కోట్లు చెల్లించాం. ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా చెల్లించాం. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థులకు వారి ఖాతాల్లోకి నగదు వేస్తాం. గతంలో కొన్ని తప్పుడు విధానాల్లో అప్పటి ప్రభుత్వం చెల్లింపులు చేసింది. అన్నింటినీ అధిగమించి ముందుకు వెళ్తున్నాం' అని చెప్పారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్లు బకాయి ఉందని చెప్పటం అవాస్తవం. ఎన్నికల కోడ్ రావటంతో ఒక్క క్వార్టర్ మాత్రమే బాకాయి పెట్టాం. అది కూడా అప్పటి ప్రతిపక్షం ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయటం వల్ల మాత్రమే పెండింగ్ పెట్టాల్సి వచ్చింది. అసలు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు ఎప్పటిలోపు చెల్లిస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విపక్షనేత బొత్స గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెప్పిన దానిలో నిజం లేదు. మేము అన్నీ రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నాం. విద్యాశాఖ మంత్రిగా వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది. గత ప్రభుత్వం 4064.59 కోట్లు బకాయలు పెట్టి వెళ్ళింది. నేను మాట్లాడిన దానికి అన్నీ ఆధారాలు సభ ముందు ఉంచుతాం అని అన్నారు.

# అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రి టీజీ భరత్



కందనవోలు కర్నూలుబడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖమంత్రిటీజీభరత్ రెండు బిల్లులు ప్రవేశపెట్టారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు బదులుగా మంత్రి టీజీ భరత్.. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల బిల్లు 2026ను, ఆంధ్రప్రదేశ్ పురపాలకశాసనముల 2వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లులు సభ ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

# స్వర్ణరథంపై శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి కటాక్షం

## - పెద్ద సంఖ్యలో రథాన్ని లాగిన మహిళలు



తిరుపతి, ఫిబ్రవరి 13( ) శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథోత్సవం కన్నులపండుగగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు ధగధగ మెరుస్తున్న స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారికి శ్రీభూదేవులు ఇరువైపుల ఉంటారు. శ్రీదేవి(లక్ష్మి) బంగారు. స్వర్ణరథం శ్రీనివాసునికి అత్యంత ప్రీతిపాత్రమైనది. ఈ స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ; భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని విశ్వాసం . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపీనాథ్, సూపరింటెండెంట్ శ్రీ రాజ్ కుమార్ , కంకణభట్టర్ శ్రీ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ముని కుమార్, శ్రీ ధన శేఖర్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల చెల్లింపు కోసం రూ.1200 కోట్లు విడుదల చేసిన సందర్భంగా విద్యామంత్రి నారా లోకేష్ విద్యార్థి లోకం కృతజ్ఞతలు తెలుపుతూ పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత ఆధ్వర్యంలో కెబిఎన్ కాలేజీ దగ్గర విద్యామంత్రి నారా లోకేష్ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగినది



కందనవోలు న్యూస్ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు ఆర్ మాధవ మాట్లాడుతూ దగా వడిన విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండ యువగాళం లో మాటిచ్చినట్టుగా గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు విడతల వారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఉపశమనం కల్పించారు.గత ముఖ్య మంత్రి ఇప్పుడు కడప ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి గంజాయి అలవాటు చేసి యువతను తప్పుదావ పట్టించారు అదేవిధంగా ఈ నియోజకవర్గంలో ఉన్న కొంతమంది వైసీపీ నాయకులు మా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతూ పిచ్చి పిచ్చి విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు కొబ్బరి చిప్పలతో సమాధానం చెప్తామని హెచ్చరిస్తూ మాట్లాడేటప్పుడు ఆరోగ్యకరమైన భాషను వాడవల్సిందిగా హితావు చేస్తున్నాము.పశ్చిమ నియోజకవర్గం టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు మోడీ వెంకట రాజు మాట్లాడుతూ ఇప్పటికే పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం అమలుతో తల్లిదండ్రులపై భారం తగ్గించిన కూటమి ప్రభుత్వం, ఇప్పటివరకు రూ. 1,788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసింది. ? కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలలలోనే రూ. 2,986 కోట్ల నిధులు విడుదల చేసి విద్యార్థులకు అండగా నిలిచింది. ? వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికేట్లను విద్యార్థులకు అందజేసినందుకు చర్యలు తీసుకున్నది.నారా లోకేష్ ధన్యవాదాలు అంటూ విద్యార్థులు థాంక్యూ లోకేష్ సార్ అంటూ నినాదాలు చేస్తూ పాలాభిషేకం నిర్వహించినారు.ఈ కార్యాక్రమం లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల గంగాధర్ రెడ్డి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కుప్పిలి నాగబాబు, ఉపాధ్యక్షులు దేవర కళ్యాణ్ , భవానీ శంకర్, తెలుగు యువత నాయకులు సారిపల్లి వినయ్ కుమార్ నాగోతి వెంకటేష్ పైలా దుర్గరావు బెవర పాపారావు తూరంగి నాగరాజు కాటుపిల్లా శివ నాగకుమార్ కె. రాజావినకొండ చంటి బొమిడి త్రినాధ్ పిళ్ళా దీపక్ పిళ్ళా వంశీ,రాఖీ,వినయ్,దత్తు నాగేంద్ర,నాగబాబు, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు దాడి మురళి,దినేష్ పాలుగొన్నారు.

# కోటపాడులో వీధి వీధినా విద్యుత్ కాంతులు



శిరివెళ్ళ.( మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వీధీవీధినా విద్యుత్ కాంతులు విరజిమ్ముతున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప తెలియజేశారు.శుక్రవారం గ్రామంలోని పలు వీదులు విద్యుత్ స్తంభాలు పర్యవేక్షించి ఎల్ ఇ డి బల్బులను అమర్చినట్లు సర్పంచ్ . మరియు గ్రామ నాయకులు వంకధార సుబ్బాసత్యనారాయణ.తెలియ జేశారు. గ్రామంలో సుమారు 20 కి పైగా స్తంభాలకు విద్యుత్ బల్బులు మరమ్మత్తులకు గురి కావడంతో వాటి స్థానంలో నూతన ఎల్ ఇ డి బల్బులను అమర్చమన్నారు.కొన్ని విద్యుత్ స్తంభాలకు తీగలు పని చేయకపోవడం వల్ల నూతన విద్యుత్ బంతి కేబుల్ తీగలు అమర్చినట్లు డి హుసేన్ బి గుర్రప్ప పేర్కొన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని కోటపాడు గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు విద్యుత్ కాంతులకు కృషి చేసినట్లు సర్పంచ్ . గ్రామపంచాయతీ సెక్రెటరీ. మనోహర్ తెలియజేశారు

# సామాజిక బాధ్యతలో యన్టీఆర్ జిల్లా పోలీసులు ముందంజు






కందనవోలు న్యూస్ విజయవాడ డ్రగ్స్ రహిత రాష్ట్రమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యం.డ్రగ్స్ పై దండయాత్ర అవగాహన సదస్సులో ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి.సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై దండయాత్ర అవగాహన సదస్సు.ముఖ్యఅతిథులుగా మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా హాజరు.విజయవాడ : డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడడమే లక్ష్యంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో "డ్రగ్స్‌పై దండయాత్ర" పేరుతో నిర్వహించిన అవగాహన సదస్సు అభినందనీయమని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. అలాగే యన్టీఆర్ జిల్లా పోలీసులు సామాజిక బాధ్యతతో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు యువతకు ఎంతో స్ఫూర్తిని అందిస్తున్నాయని కొనియాడారు.సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై దండయాత్ర పేరుతో శుక్రవారం గాంధీమున్సిపల్ హైస్కూల్ మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిపే పోరాటంపై అవగాహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా లతో పాటు తదితరులు పాల్గొన్నారు. డ్రగ్స్ పై దండయాత్ర కి సంఘీభావం తెలుపుతూ ముఖ్యఅతిథులు సంతకాలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో సుజనా ఫౌండేషన్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మేలు చేస్తోందని ప్రశంసించారు. అమరావతి రాజధాని నిలదొక్కుకోవడంలో అప్పట్లో సుప్రీంకోర్టులో సుజనా చౌదరి చేసిన న్యాయపరమైన కృషి కీలకమైందని గుర్తు చేశారు.డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనం కాకుండా కాపాడాలనే ఉద్దేశంతో పోలీసులు .కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. డ్రగ్స్ కి వ్యతిరేకంగా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఐదుగురు మహిళా పోలీసులు సైకిల్ యాత్ర నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమని, వారు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.యన్టీఆర్ జిల్లా పోలీసులు సామాజిక బాధ్యతతో ప్రజల్లో మార్పు తీసుకొచ్చే కార్యక్రమాల్లో ముందుంటారని, ముఖ్యంగా డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం యువతకి ఎలాంటి ఉపాధి చూపించకుండా ఖాళీగా వుంచడటంతో మత్తు పదార్థాలకు బానిసలయ్యారని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు.హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈగల్ టీంలను ఏర్పాటు చేసి డ్రగ్స్ రవాణాను కట్టడి చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజల్లో మార్పు తీసుకువచ్చేలా పోలీసులు కృషి చేస్తున్నారని అన్నారు.ఇంత భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని సుజనా ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన సుజనా చౌదరికి, తన వంతు బాధ్యతగా ప్రజల్లో స్వయంగా అవగాహన కల్పిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనితకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణారావు, టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావు, అబ్దుల్ ఖాదర్, పట్నాల హరిబాబు ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, గరాల కార్పొ రేషన్ డైరెక్టర్లు బేవర సాయి సుధాకర్, సుఖాసి కిరణ్, శాప్ డైరెక్టర్, 41వ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నసీమా, ప్రదాన కార్యదర్శి పితాని పద్మ, గొల్లపూడి మార్కెట్ డైరెక్టర్ మైనపల్లి రాజు, న పశ్చిమ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు పైడిమాల సుభాషిణి, పశ్చిమ నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు చైతన్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు తమీమ్ అన్సార్, క్లస్టర్ ఇన్చార్జులు ప్రభు, యెదుపాటి రామయ్య 55 డివిజన్ అధ్యక్షుడు ఎమ్.డి జాహిద్, 53 వ డివిజన్ ప్రెసిడెంట్ నందే విజయలక్ష్మి, 38వ డివిజన్ ప్రెసిడెంట్ శివశర్మ, 34వ డివిజన్ ప్రెసిడెంట్ అడ్డూరి కొండ, 37వ డివిజన్ ప్రెసిడెంట్ అమర గోపాల కృష్ణ, 51వ డివిజన్ ప్రెసిడెంట్ కుంచం దుర్గరావు, తెలుగు యువత నాయకులు లాలా యాదవ్, భవానీ శంకర్, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు మోడీ వెంకట రాజు, , మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ అలీ, తెలుగు మహిళ నాయకులు భార్గవి, మల్లేశ్వరి, కుప్పాల దుర్గ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులందరికీ అందుబాటులోకి శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13( దేవాలయాలే మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తునికి కైలాసగిరి పుణ్యఫలం దక్కాలని గౌ.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం శ్రీకాళహస్తి స్వామి దేవస్థానంలో ఆలయ ఆవరణనీలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్లాల్, శ్రీకాళహస్తి, తిరుపతి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, ఆరని శ్రీనివాసులు, గిరి ప్రదక్షణ మార్గం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం వర్చువల్ గా ప్రారంభించగా.. తిరుపతి జిల్లా నుంచి శ్రీకాళహస్తి ఆలయం ప్రాంగణం నుంచి ఆలయం ఈ వో బాపిరెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి ప్రసాద్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ చెంచు నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యుల తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అని తెలిపారు. 42 ఆలయాలను గుర్తించి మహా శివరాత్రి పర్వదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. మహా శివరాత్రి హిందూ ధర్మానికి, సనాతన ఆచారాలకు అనుగుణంగా జరుపుకుంటున్నాం అని ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గం ప్రారంభించడం ఆనందం కలిగించిందన్నారు. హిందూ ధార్మిక సంస్థలు, సనాతన ధర్మ పరిరక్షణలో అందరికంటే ఒక అడుగు ముందుండే వ్యక్తి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభసూచకమని తెలిపారు. కైలాసగిరి ప్రదక్షణ చేసే భక్తుల కోసం మార్గాన్ని ఏర్పాటు చేసి రెండు విభాగాలుగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలో దూప దీప నైవేద్యం స్కీం కింద 5,821 ఆలయాలకు నెలకి రూ. 10 వేల చొప్పున పంపుతున్నామనాన్మని 2027 పుష్కరాల సందర్భంగా పురాతన ఆలయాల పరిరక్షణకు చర్యలు 495 ఆలయాల పునర్నిర్మాణ కార్యక్రమానికి రూ.



608 కోట్లు వెచ్చించి పనులు చేపట్టామని ఏజెన్సీ ప్రాంతాల్లో, వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవాణి ఆలయాల పేరిట టీటీడీ ఆర్థిక సహకారంతో 5 వేల ఆలయాలకి రూ. 750 కోట్లు కేటాయించి చిన్న చిన్న ఆలయాలు నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఇప్పటికి 697 ఆలయాలకు, 113.25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ అనుమతులు ఇచ్చాం అని1516 ఆలయాలకు పాలకవర్గాలు నియమించాల్సి ఉంటే 1,002 నియమించామని, మిగిలినవి కూడా నియామకాలు త్వరలో చేపడతామాని గోదావరి పుష్కరాల పేరిట 31 ప్రధాన ఆలయాలను రూ. 37 కోట్లతో అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ను ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధి, గిరి ప్రదక్షణ మార్గం నిర్మాణం మరియు ఆలయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధికి సుమారు రూ.10 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు అన్నారు. గిరి మార్గం రెండు వైపులా స్వచ్ఛత, హరితీకరణ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తుడికి కైలాసగిరి



పుణ్యఫలం దక్కాలని ఆకాంక్షించారు. దేవాలయాలే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొంటూ, గతంలో జరిగిన నిర్లక్ష్యాలను పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలక మండలి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆలయ ఆస్తులు, నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆలయంలో ధర్మ పరిరక్షణకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అని తెలిపారు. దేవదాయశాఖ మంత్రి అనంత రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయ్యప్ప దేవాలయం, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం (రూ.3.70 కోట్లు), కోటకుంద?కొత్తపాలెం రోడ్డు (రూ.4 కోట్లు), వాడపల్లి, ఏడు వాగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి గోదావరి కరకట్ట రోడ్డు (రూ.4 కోట్లు) వంటి పనులు మంజూరయ్యాయని తెలిపారు. దేవాలయాలకు రోడ్లు, వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్న ఆలయాలకు కూడా రవాణా సౌకర్యాల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. తెలుపుతూ, ఆలయ అభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సుమారుగా 22 కిలోమీటర్లు కలిగిన ఈ గిరిప్రదక్షిణ మార్గం భక్తులందరికీ ఎంతో అనుకూలంగా రోడ్డు పనులను పూర్తి చేసి భక్తులందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్వామి అమ్మవార్లు ప్రతి కనుమ పండుగ, శివరాత్రి నాడు గిరిప్రదక్షిణ మార్గాన తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ప్రతి నెల పౌర్ణమి రోజు భక్తుల ఎక్కువ మంది ఈ రోడ్డు మార్గాన్ని ఉపయోగించుంటారు అని అన్నారు. గత శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ఆ ఒక్క రోజునే సుమారు 35 వేల మంది భక్తులు ఈ గిరి ప్రదక్షిణ చేశారన్నారు. అదే విధంగా 22 కిలోమీటర్ల మొత్తానికి భక్తుల సౌకర్యార్థం రాత్రి సమయంలో ఇబ్బందులు కలగకుండా బోర్డు ద్వారా రోడ్డు మార్గానికి స్ట్రీట్ లైట్స్ , మరుగు దొడ్లు, త్రాగు నీటి సదుపాయం, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# శివరాత్రి 15 ఆదివారమే

## తేల్చి చెప్పిన పండితులు



శ్రీశైలం,ఫిబ్రవరి 13(ఆర్ఎన్ఎ):పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

# 19 నుంచి శుభముహూర్త కాలం

## ఏప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు



కాకినాడ,ఫిబ్రవరి13 ): ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహుర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

# అడ్డంగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి

## మండిపడ్డ టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

అమరావతి,ఫిబ్రవరి13( :మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హీరో అల్లు అర్జున్ కూడా సిగ్గుపడేలా అంబటి సైగలు ఉన్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రజలను నిత్యం భయభ్రాంతులకు గురిచేసే ఓ క్రిమినల్ అంబటి రాంబాబు అంట్యా÷ర్ అయ్యారు. అన్ని వర్గాల ప్రజలను అడ్డగోలుగా దోచుకుని.. ఇప్పుడు కులం కార్డు బయటకు తీశారని మండిపడ్డారు. అరాచక శక్తులకు కులం కార్డు తీసే అర్హత లేదన్నారు.బీసీలు, ఆర్యవైశ్యులను అడ్డగోలుగా దోచుకున్న రాజకీయ ఉగ్రవాది అంబటి రాంబాబు' అని అనురాధ విమర్శించారు. మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను జగన్ తిట్టించినప్పుడు అంబటికి కాపు కులం గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. కాపులతో పాటు అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టిందే కాకుండా తగ్గేదేలే అంటూ సైగలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసే రాంబాబుకు.. కుటుంబ సభ్యులు ఆనాడే గడ్డిపెట్టి ఉంటే, నేడు వారు రో÷-డడెక్కాల్సిన పని ఉండేది కాదని పంచుమర్తి అనురాధ హితవుపలికారు. కాపులు తాగుబోతులంటూ అంబటి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా అనురాధ మీడియాకు వినిపించారు.

# మామిడికాయల మార్కెట్ చరిత్ర లో అధిక రేటు

## విసన్నపేట టు ముంబై

విజయవాడ,ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట లో కిట్టు మ్యాంగో అండ్ చిల్లీస్ గ్రోయర్స్ ఆధ్వర్యంలో రెండున్నర టన్నుల మామిడికాయలు విస్సన్నపేట నుండి ముంబై మార్కెట్ కు పంపడం జరిగింది అని మామిడికాయల వ్యాపారి రాయల కృష్ణయ్య(కిట్టు) తెలిపారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ మామిడికాయల మార్కెట్ చరిత్ర లో ఈ ఈ సంవత్సరం టన్ను లక్షా పది వేల రూపాయలు రేటు ఉండటం గొప్ప విషయం అని తెలిపారు. ఇదేవిధంగా రేటు ఉంటె రైతులకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు

# అక్రమ సంబంధం కేసులో లంచం మేసిన పోలీసులు

## ఎసిబి దాడిలో అడ్డంగా దొరికిపోయిన ఖాకీలు

పార్వతీపురం,ఫిబ్రవరి13( రంపచోడవరం నియోజకవర్గం గంగవరం పోలీస్ స్టేషన్‌లో అవినీతి బండారం బహిర్గతమైంది. అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో ముద్దాయి నుంచి లంచం డిమాండ్ చేసి.. నగదు స్వీకరిస్తూ గంగవరం ఎస్సై బి.వెంకటేష్, కానిస్టేబుల్ వీరబాబులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఏసీబీ అధికారుల దాడులు పోలీసు వర్గాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవర డివిజన్లోని గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన అనార్కలి అనే యువతితో దాసరి శివకుమార్ అనే వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అతని మొదటి భార్య గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై వెంకటేష్ ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో కేసు విషయాన్ని సర్దుబాటు చేయాలంటే రూ.20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేసినట్లు సమాచారం. డబ్బు ఇవ్వకపోతే కేసును కఠినంగా నమోదు చేస్తామని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక నగదు అందేంతవరకు శివకుమార్ సెల్‌ఫోన్‌ను తన వద్దనే ఉంచుకున్నట్లు బాధితుడు తెలిపారు.డబ్బు డిమాండ్‌పై విసిగిపోయిన శివకుమార్.. ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ.. డీఎస్పీ డాక్టర్ కిషోర్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ట్రాప్ ఆపరేషన్‌కు రంగం సిద్ధం చేసింది. ఏసీబీ అధికారులు ముందుగా సాక్షుల సమక్షంలో నగదు నోట్లపై రసాయన పౌడర్ పూసి బాధితుడికి అందించారు. గంగవరం పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ముందుగా ఎ÷-లాన్ చేసిన విధంగా శివకుమార్ కానిస్టేబుల్ వీరబాబుకు రూ.15,000 నగదు అందజేశాడు. నగదు స్వీకరించిన వెంటనే అక్కడే గస్తీ కాస్తున్న ఏసీబీ అధికారులు దాడి చేసి కానిస్టేబుల్ వీరబాబును అదుపులోకి తీసుకున్నారు. రసాయన పరీక్షల్లో ఈయన చేతులకు పౌడర్ ఆనవాళ్లు బయటపడినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో ఎస్సై వెంకటేష్ సూచన మేరకు తాను డబ్బు తీసుకున్నట్లు కానిస్టేబుల్ వీరబాబు వెల్లడించినట్లు సమాచారం.అనంతరం ఎస్సై వెంకటేష్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. డబ్బు డిమాండ్ చేసిన ఆధారాలపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే లంచం వ్యవహారంలో చిక్కుకోవడం స్థానికంగా చర్చనీయాంశ మైంది. అక్రమ సంబంధం కేసును సర్దుబాటు పేరుతో డబ్బులు డిమాండ్ చేయడం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని ఒత్తిడి తేవడం వంటి ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

# విజయనగరానికి పూర్వ వైభవం

విజయనగరం.ఫిబ్రవరి 13, ఉత్తరాంధ్ర ముఖచిత్రం వేగంగా మారుతోంది. విశాఖపట్నం ఐటీ , పారిశ్రామిక కేంద్రంగా విస్తరిస్తుండగా, దానికి ఆనుకుని ఉన్న విజయనగరం జిల్లా ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలో రెండో హాట్‌స్పాట్‌గా అవతరించింది. ముఖ్యంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు 90 శాతానికి పైగా పూర్తి కావడమే కాకుండా, 2026 జూన్ నాటికి కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభం కానుండటంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి.వలం పెట్టుబడిదారులే కాకుండా, విశాఖలో ఇళ్లు కొనలేని మధ్యతరగతి ప్రజలు కూడా విజయనగరం వైపు మొగ్గు చూపుతున్నారు. విజయనగరం ? విశాఖపట్నం మధ్య ఉన్న అనుసంధానత ఈ బూమ్‌కు ప్రధాన కారణం.

విశాఖలోని మధురవాడ ఐటీ సెజ్ నుంచి విజయనగరం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉండటం, విశాఖ-రాయ్‌పూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం కావడంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గింది.గంకలాం, నెల్లిమర్ల, చొట్టవలస వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్లు వెలుస్తున్నాయి. విశాఖ నగర శివార్లలో గజం ధర రూ. 30,000 దాటగా, విజయనగరం పరిసరాల్లో ఇప్పటికీ రూ. 10,000 నుండి రూ. 15,000 మధ్య లభిస్తుండటం కొనుగోలుదారులను ఆకర్షిస్తోంది. మౌలిక సదుపాయాల పరంగా కూడా జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అనుబంధంగా ఏవియేషన్ సిటీ, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటు కానుండటం వల్ల రాబోయే రోజుల్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.బీచ్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తయితే విజయనగరం నుండి విశాఖకు తీరం వెంబడి ప్రయాణం మరింత సులభతరం కానుంది. భవిష్యత్తులో ఈ రెండు నగరాలు జంట నగరాలుగా మారే అవకాశం ఉందన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మరింత ఊతాన్నిస్తున్నాయి.

# ఉదయం సీబీఎన్... రాత్రి లోకేష్..

## ఎమ్మెల్యేలతో వరుస భేటీలు



విజయవాడ, ఫిబ్రవరి 13, పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే అపాయింట్‌మెంట్ కోరి తమను కలవాలనుకునే బదులు.. చంద్రబాబే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలతో భేటీ అవుతున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది.ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడిక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారట.ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి “ఎక్స్” వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్..కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూటమి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నారా లోకేశ్ ప్రజా దర్బార్ ను ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది ఈ ప్రజాదర్బార్ కు హాజరవుతూ వినతులను అందచేస్తున్నారు. వంద శాతం ఈ సమస్యలను పరిష్కరించకపోయినప్పటికీ దాదాపు ఎనభై శాతం సమస్యలు పరిష్కారమవుతున్నాయి. లోకేశ్ ప్రజాదర్బార్ కు వెళితే తమ సమస్యలను పరిష్కారం అవుతాయని భావించి అన్ని నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు.ఇక తాజాగా నారా లోకేశ్ మరొక కొత్త సంప్రదాయానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. ఒక్కోరోజు ఒక్కో పార్లమెంటు నియోజకర్గ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలకు కుటుంబ సమేతంగా నారా లోకేశ్ డిన్నర్ సమావేశాన్ని నిర్వహించను న్నారు.ఎమ్మెల్యేలతో పాటు వారి కుటుంబ సభ్యులను కలుసుకుని వారి సమస్యలను గురించి నారా లోకేశ్ తెలుసుకోనున్నారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆయన చర్చించను న్నారు. ఈరోజు చిత్తూరు పార్లమె ంటు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. వారి సమస్యలను వినడంతో పాటు వారితో ఫొటోలు దిగి వారితో కాసేపు గడపనున్నారు.ఇక కార్యకర్తల సమావేశాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న టీడీపీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ వారికి గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల టీడీపీ సోషల్ మీడియా మరింత యాక్టివ్ అవుతుందనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా సోషల్ మీడియాలో ఉండే కార్యకర్తలు అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులు దక్కలేదని, మరికొన్ని కారణాలతో వారు యాక్టివ్ గా లేకపోవడాన్ని గుర్తించిన నారా లోకేశ్ వారిని మరింత యాక్టివేట్ చేసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద బలగాన్ని మూడేళ్ల ముందు నుంచే ఎన్నికలకు నారా లోకేశ్ సిద్ధం చేస్తున్నారు.

# దువ్వాడకు లైన్ క్లియర్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, ఏపీ అసెంబ్లీ ఆవరణలో మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కలవడం చర్చనీయాంశం అవుతోంది. గతేడాది ఏప్రిల్‌లో దువ్వాడను వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత వైసీపీ పార్టీకి, మాజీ సీఎం జగన్‌కు దూరంగా ఉన్నారు దువ్వాడ. అసెంబ్లీ సమావేశాల స్టార్టింగ్ రోజు సభకు అటెండ్ అయి వాకౌట్ చేసి వస్తున్న జగన్‌ను సడెన్‌గా వెళ్లి కలిశారు దువ్వాడ శ్రీనివాస్. జగన్ కాళ్లకు దండం పెట్టారాయాన.ఏం చేద్దామనుకుంటున్నావ్ శ్రీనివాస్ అంటూ జగన్ పకలరించగా..ధర్మాన సోదరులు మీకు రాంగ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చారని..ధర్మానతో ఉన్న అంశాలపై మాట్లాడాలని దువ్వాడ జగన్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. దువ్వాడ శ్రీనివాస్‌కు జగన్ క్లాస్ పీకారని..కొంచెం పద్ధతి మార్చుకో అని చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే జగనే పిలిచి..ఓ సారి వచ్చి కలవమంటే కలిశానని చెప్పుకుంటున్నారట దువ్వాడ. తాడేపల్లికి వచ్చి తనను కలవాలని దువ్వాడకు జగన్ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.తన వాణి వినిపిస్తానని..త్వరలోనే జగన్‌ను కలుస్తానంటున్నారు దువ్వాడ. పైగా తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుడి వైపు మాట్లాడతానని..మెడికల్ కాలేజీలని పీపీపీ విధానంలో చేపట్టాల్సిన అవసరం లేదని కూడా దువ్వాడ తన పాయింట్ వ్యూను వ్యక్తం చేస్తున్నారట. ధర్మాన, కింజరాపు సోదరులు సీట్ రాకుండా చేస్తే..వైసీపీ నుంచి జగన్ అవకాశం ఇవ్వకపోతే సొంతగా పోటీ చేసి తన బలం ఏంటో చూపించాలనే ఆలోచనలో దువ్వాడ ఉన్నట్లుగా ఇన్‌సైడ్ టాక్.వైసీపీ నుంచి సస్పెండ్ చేసినా, అధినేత జగన్ అంటే తనకు ఎంతో అభిమానమని ఎమ్మెల్సీ దువ్వాడ ఎప్పుడూ చెబుతుంటారు. చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ ఆ జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్‌పై చేస్తున్న విమర్శలు వైసీపీని తీవ్ర ఇబ్బందికరంగా మారాయటపార్టీ సీనియర్లపై బహిరంగంగా విమర్శలు చేస్తున్న దువ్వాడ వ్యవహారం వైసీపీలో తీవ్ర చర్చే నడుస్తోందట. వైసీపీ నేతలైన ధర్మాన సోదరులను వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం ఉంది.ఆయనపై భక్తి ఉన్నట్లు చెప్పుకుంటున్నారట. అయితే దువ్వాడ విషయంలో జగన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నట్లుగా ఓ చర్చ నడుస్తోంది.

# మహిళల అకౌంట్లలోకి 5 వేలు బదిలీ.. సీఎం స్టాలిన్ కీలక ప్రకటన




చెన్నై: అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. తమిళనాడు ప్రభుత్వం మహిళలకు భారీ నజరానా అందజేసింది. రాష్ట్రంలోని సుమారు 1.31 కోట్ల మంది మహిళలకు ఇవాళ 5 వేలు బదిలీ చేసినట్లు సీఎం ఎంకే స్టాలిన్ తెలిపారు. కలైగనార్ మగలిర్ ఉరిమై తోగై స్కీమ్ కింద నగదును ట్రాన్స్‌ఫర్ చేశారు. ఒక్క రోజే రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 6550 కోట్లు పంపిణీ చేసింది. సీఎం స్టాలిన్ మరో ప్రకటన కూడా చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తే, సహాయ నగదును రెండు వేలకు పెంచనున్నట్లు చెప్పారు. కేఎంయూటీ స్కీమ్ కింద గత మూడు నెలలకు చెందిన మూడు వేలతో పాటు వన్‌టైం సమ్మర్ రిలీఫ్ కింద అదనంగా మరో రెండు వేలు కలిపి మహిళల అకౌంట్లలో డిపాజిట్ చేశారు.లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లలోకి నేరుగా ఆ అమౌంట్‌ను బదిలీ చేశారు. ఈ స్కీమ్‌ను అడ్డుకునేందుకు విపక్షాలు ప్రయత్నించినట్లు ఆయన ఆరోపించారు. ఎన్నికల నియమావళి సాకుతో నిధులను అడ్డుకునేందుకు ప్రయత్నించారన్నారు. డీఎంకే సర్కారు కేఎంయూటీ స్కీమ్ కింద ప్రతి నెల అర్హులైన మహిళలకు వెయ్యి రూపాయులు తమ అకౌంట్లలోకి ట్రాన్స్‌ఫర్ చేయనున్నది. ఒకవేళ తాము కూడా అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతినెల రెండు వేలు ఇవ్వనున్నట్లు అన్నాడీఎంకే నేత పళనిస్వామి ప్రామిస్ చేసిన విషయం తెలిసిందే.

# యూరియా కోసం పురుగుమందు డబ్బాలతో రైతుల నిరసన



అనంతగిరి, ఫిబ్రవరి 13 : రైతులకు యూరియా కష్టాలు తప్పేలా కనిపించడం లేదు. రైతులు ఎవరూ క్యూలైన్‌లో కనిపించకూడదని భావించిన ప్రభుత్వం యాప్ ను అందుబాటులో తెచ్చింది. యాప్ లో సైతం రైతులకు యూరియా బుక్ అవ్వక నానా అవస్థలు పడుతున్నారు. సెల్ ఫోన్ చేతిలో పట్టుకుని గంటలకొద్ది నిరీక్షించినా ఒక్క యూరియా కట్ట కూడా బుక్ కాకపోవడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న స్టాక్ అంతా క్షణాల్లోనే మాయమై పోతుండడంతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన రైతులకు యూరియా ఆన్‌లైన్‌లో బుక్ కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం నిరసనకు దిగారు. కోదాడ- అనంతగిరి రోడ్డుపై పురుగుమందు డబ్బాలతో బైఠాయించి నిరసన తెలిపారు.అనంతరం ఖానాపురం ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో వ్యవసాయ అధికారులను నిలదీశారు. సంఘ పరిధిలోకి 444 యూరియా కట్టలు ఆన్‌లైన్‌లో వచ్చినప్పటికీ తమకు ఒక కట్ట కూడా బుక్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కట్టలు ఆన్‌లైన్లో పెడతామన్న సమయానికి కాకుండా ఆలస్యంగా ఆన్‌లైన్‌లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రతి సీజన్‌లో యూరియా విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సంఘ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.

# కేడీసీలో ప్రపంచ హీమోగ్లోబిన్ అవగాహన దినోత్సవం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ స్వయంప్రతిపత్తి(కేడీసీ) బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ హీమోగ్లోబిన్ అవగాహన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానవ శరీరంలో ఆక్సిజన్ సరఫరాకు హీమోగ్లోబిన్ ఎంత కీలకమో వివరిస్తూ, రక్తహీనతను నివారించడం ద్వారానే చురుకైన విద్యార్థి దశ సాధ్యమని పేర్కొన్నారు. బయోటెక్నాలజీ విభాగాధిపతి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ ఐరన్ (ఇనుము) లోపాన్ని అధిగమించేందుకు తీసుకోవాల్సిన ఆహార నియమాలపై అవగాహన కల్పించారు.ముదురు ఆకుపచ్చ కూరగాయలు, ఎండు ఖర్జూరం, బీట్‌రూట్ వంటి పోషక విలువలున్న ఆహారం ద్వారా రక్తాన్ని వృద్ధి చేసుకోవచ్చని సూచించారు. అనంతరం రఘు మాట్లాడుతూ హీమోగ్లోబిన్ స్థాయిలు తగ్గడం వలన కలిగే తీవ్రమైన అలసట, ఏకాగ్రత లోపించడం వంటి దుష్ప్రభావాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రజనీలత, కోమల్, సమ్మయ్య, దినేష్, సమత, శ్యామ్, యుగేందర్, మహేందర్, సీతారాములు పాల్గొన్నారు.



# డబ్బులు తీసుకోండి.. 'విజిల్'కు అండగా నిలవండి..

## డీఎంకే డబ్బుల పంపిణీపై విజయ్



తమిళనాడులోని మహిళలకు డీఎంకే ప్రభుత్వం రూ.5,000 అకౌంట్లో వేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ అంశంపై టీవీకే పార్టీ అధినేత, నటుడు విజయ్ స్పందించారు. ఎప్పుడూ లేనిది ఇప్పుడు ఒకేసారి అడ్వాన్స్‌గా డబ్బులు వేయడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాదు.. మహిళలు ఆ డబ్బులు తీసుకుని, తన పార్టీ టీవీకేకు అండగా నిలవాలని సూచించారు. తన విజిల్ గుర్తు అధికార పార్టీని భయపెడుతోందని, అందువల్లే ఈ డబ్బులు పంపిణీ చేశారని విజయ్ అభిప్రాయపడ్డారు.మహిళలకు ప్రతి నెలా ఇవ్వాల్సిన రూ.1,000ని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి రూ.3 వేలతోపాటు, సమ్మర్ బొనాంజా కింద మరో రూ.2,000 కలిపి రూ.5 వేలు అకౌంట్లలో వేశారు. అయితే, వచ్చే వేసవిలో జరగనున్న ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకే డీఎంకే ఆధ్వర్యంలోని స్టాలిన్ ప్రభుత్వం ఈ పని చేసిందని టీవీకే సహా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ మేరకు ఎక్స్ వేదికగా విజయ్ ఈ అంశంపై స్పందించారు. "సడెన్‌గా సమ్మర్ బొనాంజా పేరిట రూ.2 వేలు అదనంగా ఎందుకిచ్చారు. ఇది ప్రజల డబ్బుతో ఓట్లను కొనుగోలు చేయడమే. ప్రతి ఏడాది సమ్మర్ వస్తుంది కదా.. కానీ, ఈసారి మాత్రమే అదనంగా డబ్బులు అకౌంట్లో వేశారు. ప్రతి నెలా రూ.15వ తారీఖున పడే డబ్బులు ఈసారి మాత్రం 13వ తేదీనే ఎందుకు ఇచ్చారు..?కారణం మా విజిల్ గుర్తు. ప్రతి ఇంట్లో, వీధిలో విజిల్ శబ్దాలు మోగుతున్నాయి. ఆ భయంతోనే మహిళలకు డబ్బులు ఇచ్చారు. మేం బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్నామని, విజయం సాధించబోతున్నామని, ప్రభుత్వంతో బాగా పని చేయించగలమని దీని ద్వారా రుజువైంది. నేను మంచి పాలన అందిస్తా. నాకు అనుభవం ఉందా అని అడుతున్నారు. మీకు మాత్రం అవినీతిలో తప్ప అనుభవం ఉందా" అని విజయ్ ప్రశ్నించారు. డీఎంకే ప్రభుత్వం వేసిన డబ్బులు తీసుకుని, తమ పార్టీకి అండగా నిలవాలని కోరాడు.

# 35 మున్సిపాలిటీల్లో హంగ్..

## బీఆర్ఎస్, కాంగ్రెస్ హోరాహోరి..!




రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపాలిటీలకు ఇటీవల ఎన్నికలు జరుగగా.. ఇవాళ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. సాయంత్రం 5 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 60కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్ఎస్ పార్టీ 15 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలుచోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ జరిగింది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం బేరసారాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకంగా మారారు.శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి తదితర మున్సిపాలిటీలు ఉన్నాయి.ఇక ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ తన ఖాతాలో 8 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట, మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆమన్‌గల్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, మెదక్ జిల్లాలోని దుబ్బాక, తుప్రాన్‌తోపాటు మరో మూడు మున్సిపాలిటీలు ఉన్నాయి.ఇక అధికార కాంగ్రెస్ పార్టీ 60కి పైగా మున్సిపాలిటీల్లో విజయం సాధించింది. అందులో నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, సూర్యాపేట, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, సంగారెడ్డి, హుజూరాబాద్, దేవరకొండ, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మథిర, ఇల్లందు, ములుగు, ఆత్మకూరు, చెన్నూరు, రామాయంపేట, వైరా, కల్లూరు, భద్రాచలం తదితర మున్సిపాలిటీల్లో గెలిచింది.కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ విజయం సాధించింది.

# 7 ఏళ్ల బహిష్కరణకు గురైనా బంగ్లా ప్రధానిగా తారిఖ్.. ఇండియాతో వైఖరి ఎలా ఉంటుంది..?

బంగ్లాదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) భారీ విజయం సాధించింది. దీంతో ఈ పార్టీ తరఫున తారిఖ్ రహమాన్ ప్రధానిగా ఎన్నికవుతారు. అయితే, ఒకప్పుడు దేశ బహిష్కరణకు గురైన తారిఖ్.. బంగ్లాదేశ్ తిరిగొచ్చిన కొద్ది రోజుల్లోనే ఆయన ప్రధాని పదవి చేపట్టబోతుండటం విశేషం. తారిఖ్ రహమాన్ 17 ఏళ్లు దేశ బహిష్కరణకు గురై, బ్రిటన్‌లో ఉన్నారు. గత ఏడాది డిసెంబర్లో దేశానికి తిరిగొచ్చారు.రహమాన్ బంగ్లా మాజీ ప్రధాని ఖాలిదా జియా తనయుడు. ఆమె అధికారంలో ఉన్న 2002-2006 కాలంలో రహమాన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి, అవినీతికి పాల్పడ్డాడని ఆరోపణలొచ్చాయి. దీంతో తన తల్లి ప్రభుత్వం కూలిపోయిన తర్వాత అతడిపై అవినీతి ఆరోపణలు రావడంతో 2007లో అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసింది. 17 నెలలు జైలులో ఉన్నాడు. తర్వాత దేశ బహిష్కరణకు గురి కావడంతో బ్రిటన్ వెళ్లిపోయారు. తన తల్లి మరణంతో 17 ఏళ్ల తర్వాత గత ఏడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్ తిరిగొచ్చాడు. ఈ సందర్భంగా అతడికి ఘన స్వాగతం లభించింది. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తన తల్లి మరణం తర్వాత ఆయన ఆ పార్టీ బాధ్యతలు చేపట్టారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించారు. తన పార్టీని విజయపథంలో నడిపించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత బీఎన్‌పీ అధికారంలోకి వచ్చింది. డార్క్ ప్రిన్స్‌గా పిలిచే అతడు తన తల్లి ప్రధానిగా ఉన్నప్పుడు షాడో



పీఎంగా వ్యవహరించారు.బీఎన్‌పీ గతంలో ఇండియాతో వ్యతిరేక వైఖరి అవలంబించింది. ఆమె తల్లి ప్రధానిగా ఉన్న సమయంలో ఇండియాకు వ్యతిరేకంగా చాలా చర్యలు తీసుకుంది. భారత వ్యతిరేక శక్తులకు ఆమె ఆశ్రయం ఇచ్చారనే ఆరోపణలున్నాయి. వ్యాపార, వాణిజ్య పరమైన అంశాలు, జల వివాదాల్లో ఇరు దేశాల మధ్య అనేక విబేధాలు తలెత్తాయి. అయితే, ఇప్పుడు ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుంది అనేది కీలకం. ఈ అంశంపై తారిఖ్ భిన్నంగా వ్యవహరించవచ్చని విశ్లేషకుల అంచనా. సమ్మిళిత బంగ్లాదేశ్ అంటూ ఆయన కొత్త నినాదం అందుకున్నారు. అంటే ఎవరితో శతృత్వం లేకుండా వ్యవహరిస్తామని చెప్పారు. దీంతో ఆయన ఇండియాతో ఎక్కువ విబేధాలు తెచ్చుకోకపోవచ్చని అంచనా.ఇండియాకు బంగ్లాదేశ్‌తో ఇప్పుడు సంబంధాలు బలపడటం చాలా కీలకం. రెండు దేశాల మధ్య దాదాపు 4,000 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. సరిహద్దు భద్రత, శాంతి భద్రతలు, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత వంటి అనేక అంశాల్లో ఇరు దేశాలు సమన్వయంతో పని చేయాల్సి ఉంది.

# రీకౌంటింగ్‌లో కాంగ్రెస్ గెలుపు.. అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ నాయకుల ఆందోళన



జోగులాంబ గద్వాల : గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ (అభ్యర్థిని రీకౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎనిమిదో వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి జయమ్మ ఒక ఓటుతో గెలిచింది .ప్రత్యర్థి రీకౌంటింగ్ చేయాలని కోరగా అధికారులు రీకౌంటింగ్ చేశారు ఈ లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థికి ఒక ఓటు ఎక్కువగా రావడంతో తిరిగి రీకౌంటింగ్ జరుపాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల అధికారులను కోరారు. దీంతో వారు ససేమిరా అనడంతో బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు గౌడ్. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవులు రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.ఓట్ల లెక్కింపులో ఇన్ వ్యాలిడిటీ ఓటును ఆర్వో లెక్కించి కాంగ్రెస్ అభ్యర్థి గెలిచే విధంగా అధికారులు ప్రయత్నం చేశారని బీఆర్ఎస్ అభ్యర్థి ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతోనే బీఆర్ఎస్ గెలిచిన స్థానాన్ని కాంగ్రెస్ గెలిచినట్టుగా ప్రకటించారని , ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు వెల్లడించారు.

# ఆస్వాదించండి... ఆపైనే పంచుకోండి

పర్యాటకులు తాము చూసే ప్రదేశాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవ దానికి ముందు ఆ ప్రదేశాల రమణీ యత, ప్రకృతి సౌందర్యం, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించాలని కేరళ రాష్ట్ర పర్యాటకశాఖ ప్రత్యేకాధి కారి సూరజ్ కోరారు. రానున్న వేసవి పర్యాటక సీజన్ను దృష్టిలో ఉంచుకుని 'ట్రావెల్ నౌ- పోస్ట్ లేటర్' నినాదంతో ప్రచారాన్ని ప్రారంభించామని తెలిపారు. సోమాజిగూడలోని ది పార్క్ హోటల్ లో కేరళ పర్యాటక రంగానికి సంబంధించి ప్రత్యేక కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఫొటోలు, వీడియోల మోజులో పడి అసలైన ప్రకృతి అందాలను ఆస్వాదించలేకపోతున్న పర్యాటకుల కోసం ఈ కొత్త ఆలోచన చేసినట్లు తెలిపారు. ఈ నెల 13 నుంచి తిరువనంతపురంలో ప్రారంభమయ్యే నిశాగంది నృత్యోత్సవంలో ప్రముఖ కళాకారులు ప్రదర్శ నలతో అలరిస్తారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 వారసత్వ మార్గాలను పర్యాటకుల కోసం సిద్ధం చేసినట్లు వివరించారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ నాయకుల సంబరాలు



మంచిర్యాల : జిల్లాలోని క్యాతనపల్లి ( మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలు సాధించిన బీఆర్ఎస్ మిత్రపక్షమైన సీపీఐ నాయకులు కలసి శుక్రవారం గెలుపు సంబరాలు నిర్వహించారు. ఎన్నికల్లో మొత్తం 22 స్థానాలకు గాను బీఆర్ఎస్ 12దీంతో బీఆర్ఎస్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బాల్కసుమన్, సీపీఐ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ పట్టణంలో సంబరాలు జరిపారు. మున్సిపాలిటీ ప్రజలు ఆశీర్వదించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పతనానికి మున్సిపాలిటీ ఎన్నికలు నాంది అని అన్నారు. రాబోయే రోజుల్లో కౌన్సిల్ లో మంచి పరిపాలన అందిస్తామని, కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన మున్సిపల్ ప్రజలు బీఆర్ఎస్ ,సీపీఐని ఆశీర్వదించారని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ అభ్యర్థికి గెలుపు పత్రం.. నల్లగొండలో ఉద్రిక్తత

నల్లగొండ : నల్లగొండ కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. 14వ వార్డులో బీఆరెస్ అభ్యర్థి గెలిచినా కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లుగా అధికారులు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. దాంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకుని బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో కౌంటింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు.మాజీ ఎమ్మెల్యే కంచర్ల కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ పోలీసులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులను తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. చివరికి నిరసనకారులను చెదరగొట్టేందుక పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు.



# సంపాదకీయం

## ఇండియాలో రైట్ టు రీ కాల్ సాధ్యమేనా

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పార్లమెంటులో రైట్ టు రీకాల్ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టారు. ఇది భారత రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఎన్నికైన ప్రతినిధి తన విధుల్లో విఫలమైతే లేదా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తే, పదవీకాలం ముగియక ముందే వారిని వెనక్కి పిలిచే అధికారం ఉండాని ఈ బిల్లు పెట్టారు. ఈ అధికారం ప్రజాస్వామ్యానికి నిజంగా వేలు చేన్తుందా? లేదా అస్థిరతకు దారితీస్తుందా?భారత ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఐదేళ్లకోసారి మాత్రవే తన తీర్పును తెలిపే అవకాశం ఉంటుంది. పార్లమెంటులో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా 'రైట్ టు రీకాల్' అంశాన్ని లేవనెత్తారు. పనితీరు బాలేని ప్రజాప్రతినిధులను ఐదేళ్ల పాటు భరించాల్సిన అవసరం లేదని, వారిని మధ్యలోనే తొలగించే అధికారం ఓటర్లకు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ సహా ప్రపంచంలోని 24 దేశాల్లో రైట్ టు రీకాల్ అమలులో ఉందని గుర్తుచేశారు. భారతదేశంలో కూడా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ఈ విధానం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ గ్యాప్‌లో ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో లేకపోయినా, అవినీతికి పాల్పడినా ఓటరు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. రాఘవ్ చద్దా వాదన ప్రకారం, రైట్ టు రీకాల్ అమలులోకి వస్తే ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉండేవారికి ఇది ఒక హెచ్చరికగా మారుతుంది. ఇది ఓటరును కేవలం ఐదేళ్లకోసారి ఓటు వేసే యంత్రంగా కాకుండా, నిరంతరం పర్యవేక్షించే శక్తిగా మారున్తుంది.సిద్ధాంతపరంగా ఇది అద్భుతంగా అనిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో దీని అమలు అనేక సవాళ్లతో కూడుకున్నది. భారత్ వంటి బహుళ పార్టీలు, తీవ్రమైన రాజకీయ వైషమ్యాలు ఉన్న దేశంలో ఈ చట్టం రాజకీయ కక్షసాధింపున కు ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. ఓడిపోయిన అభ్యర్థులు లేదా ప్రత్యర్థి పార్టీలు నిరంతరం రీకాల్ పిటిషన్లతో పాలనను స్తంభింపజేసే అవకాశం ఉంది. ఇది దేశంలో నిరంతరం ఎన్నికల వాతావరణాన్ని సృష్టించి, అభివృద్ధి పనులను పక్కదారి పట్టించవచ్చు. అలాగే, ఒక ఎన్నిక నిర్వహణకు అయ్యే భారీ ఖర్చును దేశ ఆర్థిక వ్యవస్థ పదే పదే భరించడం కష్టసాధ్యం.అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, స్విట్జర్లాండ్, కెనడా వంటి దేశాల్లో ఈ విధానం పాక్షికంగా అమల్లో ఉంది. జయప్రకాష్ నారాయణ్ వంటి వారు గతంలోనే దీని గురించి గళమెత్తారు. అయితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఈ విధానాన్ని తీసుకురావాలంటే ఓటరు చైతన్యం చాలా అవసరం.మరో వైపు 10 మార్చి 2017న ఎంపీ వరుణ్ గాంధీ, ఎన్నికైన ఎంపీల, ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే, ప్రజలు ఆ ప్రజాప్రతినిధులను పదవి నుంచి తొలగించేలా చట్టం చేసేందుకు 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో సవరణను ప్రతిపాదిస్తూ లోక్‌సభలో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు.ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రకారం, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఓటు వేసిన వారిలో 75% మంది వారి పనితీరు పట్ల సంతృప్తి చెందకపోతే, ఎన్నికైన రెండేళ్లలోపు వారిని రీకాల్ చేయవచ్చు. ఇందుకోసం ఎన్నికల తర్వాత కనీసం రెండు సంవత్సరాల వ్యవధి తర్వాత నియోజకవర్గంలోని ఏ ఓటరు అయినా స్పీకర్ ముందు పిటిషన్ దాఖలు చేయడం ద్వారా రీకాల్ ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఈ రీకాల్ పిటిషన్ పై ఆ నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో కనీసం నాలుగో వంతు మంది సంతకం చేయాలి. స్పీకర్ పిటిషన్ యొక్క ప్రామాణికతను పరిశీలించిన తర్వాత, ఓటర్ల సంతకాలను ధృవీకరించడానికి స్పీకర్ దానిని ఈసీఐకి బదిలీ చేస్తాడు. స్పీకర్ నుండి రీకాల్ పిటిషన్ అందిన తర్వాత, ఎన్నికల కమిషన్, రీకాల్ పిటిషన్‌పై సంతకాల ప్రామాణికతను కోసం ధృవీకరణ ప్రక్రియను ప్రారంభించి, దీనిని ఒక నిర్దిష్ట వ్యవధిలోపు పూర్తి చేయాలి. అనంతరం రీకాల్ ప్రక్రియను నిర్వహిన్తుంది. దీనికోనం ఎంపీ లేదా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పది ప్రాంతాల్లో రీకాల్ పిటిషన్‌పై ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలి. రీకాల్ పిటిషన్‌కు అనుకూలంగా సదరు ప్రజాప్రతినిధి ఎన్నికల్లో పొందిన ఓట్లలో కనీసం 3/4 వంతు ఓట్లు వస్తే రీకాల్ పిటిషన్ విజయవంతమైందని భావిస్తారు అంటే సదరు ప్రజాప్రతినిధిని పదవి నుండి తొలగిస్తారు, ఆ తర్వాత ఈసీఐ ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికను నిర్వహించాలి. కుల, మత సమీకరణాలతో ఓట్లు పడే మన దగ్గర, రీకాల్ ప్రక్రియ కూడా కుల రాజకీయాల చుట్టూ తిరిగే ప్రమాదం లేకపోలేదు.రాఘవ్ చద్దా డిమాండ్ చేస్తున్న ఈ హక్కు ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేసే అవకాశం ఉన్నప్పటికీ, దీనికి కఠినమైన నిబంధనలు ఉండాలి. ఉదాహరణకు, కనీసం మూడేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాతే రీకాల్‌కు అనుమతించడం, మెజారిటీ ఓటర్లు సంతకాలు చేస్తేనే ప్రక్రియ మొదలుపెట్టడం వంటి రక్షణ కవచాలు ఉండాలి. రైట్ టు రీకాల్ అనేది ప్రజాస్వామ్య పరిణామ క్రమంలో ఒక గొప్ప అడుగు కావచ్చు, కానీ అది అరాచక రాజకీయాలకు దారి తీయకుండా చూడటం చట్టసభల బాధ్యత. ప్రస్తుతం ప్రైవేటు మెంబర్ బిల్లు వలన.. ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఇది ఒకందుకు మంచిదే.ప్రైవేట్ మెంబర్ బిల్లులు చాలా అరుదుగా చట్టాలుగా మారతాయి. సుమారు గత 45 ఏళ్లలో, ఒక్క ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా పార్లమెంటులో ఆమోదం పొందలేదు. పార్లమెంటు ఆమోదించిన చివరి ప్రైవేట్ మెంబర్ బిల్లు సుప్రీంకోర్టు (క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి విస్తరణ) బిల్లు, 1968. ఇది 09 ఆగస్టు 1970న చట్టంగా మారింది. 1952 నుండి ఇప్పటివరకు కేవలం 14 ప్రైవేట్ మెంబర్ బిల్లులు మాత్రమే చట్టాలుగా మారాయి. పార్లమెంటులో ఆమోదం పొందిన ప్రైవేట్ మెంబర్ బిల్లులకు సంబంధించిన మరింత సమాచారం కోసం ఇక్కడ ఒ ఇక్కడ చూడండి.చివరగా, 'రైట్ టు రీకాల్' బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని ఎలాంటి విశ్వసనీయ రిపోర్ట్స్ లేవు.

# మారకపోతే... వేటే

విజయవాడ, ఫిబ్రవరి 13, టీడీపీ ఎమ్మెల్యేకు పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ లాబీల్లో ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు.. ఇకపై పద్ధతి మార్చుకోవాలని పల్లా ఎమ్మెల్యేకు చెప్పారు. కొంతకాలంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎన్నికల్లో టికెట్ కోసం డబ్బులు వసూలు చేశారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే వాట్సాప్ స్టేటస్‌లతో సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహంగా ఉంది.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్ట్‌లు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది.కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి.కొలికపూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడంతో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలికపూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది

తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు. అమరావతి ఉద్యమంతో కొలికపూడి శ్రీనివాసరావు మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో టీడీపీ తిరువూరు టికెట్ ఇచ్చింది.. ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి ఆయన వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేయడంతో అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఒకసారి అధిష్టానం పిలిచి మాట్లాడింది.. అయినా సరే ఆయన మాత్రం వెనక్కు తగ్గలేదు. ఆయన తీరు మార్చుకోకుండా సొంత పార్టీ నేతలపై వాట్సాప్ స్టేటస్‌లు పెట్టారు. అలాగే గతేడాది కొలికపూడి మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ఎయిర్‌పోర్టులో కలవడంపై కూడా దుమారం రేగింది. అయితే ఈ ఎపిసోడ్‌పై అధిష్టానం ఆరా తీసింది. అయితే ఎయిర్‌పోర్ట్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదురయ్యారని.. మర్యాదపూర్వకంగా పలకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. దీని వెనుక ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇలా ఎమ్మెల్యే శ్రీనివాసరావు వరుస వివాదాలతో అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది.. అందుకే పల్లా శ్రీనివాస్ కొలికపూడిని హెచ్చరించినట్లు తెలుస్తోంది. మరి ఇకపైనా ఆయన పద్ధతి మార్చుకుంటారో లేదో చూడాలి.

## నగరంలో అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు.

**బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ ఏర్పాటు.**

**అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం.**

**సమస్యల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ : 0877-2256766.9000822909**

తిరుపతి,నగరంలో తోపుడు బండ్లు, పండ్లు, పూలు, కూరగాయలు విక్రయించే వారి వద్ద ఎవరైనా అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు.. నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ టెండర్ దారుడు సకాలంలో నగదు చెల్లించనందున టెండర్ రద్దు చేశారని తెలిపారు. కావున మార్కెట్ కు సంబందించిన వసూళ్లు నగరపాలక సంస్థ సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులు ఎవ్వరూ కూడా నగరంలో పన్నులు పండ్లు, కూరగాయలు, పూలు, తోపుడు బండ్ల వారి వద్ద నగదు వసూలు చేయరాదనీ తెలిపారు. నగరపాలక సంస్థ సిబ్బంది కాకుండా ప్రయివేట్ వ్యక్తులు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాన్తుల పరిష్కారానికి కంట్రోల్ నెంబర్.బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ నెంబర్లు 0877- 2256766, 9000822909 ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరి దరఖాస్తులు ఎక్కడ ఉన్నాయి, ఎన్ని రోజుల్లో క్లియర్ అవుతాయి వంటి సమాచారం ఎప్పటికప్పుడు తెలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అవసరమైన పత్రాల సమాచారం కూడా అందించి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలే స్వయంగా ఆన్లైన్ ద్వారా బి.పి.ఎస్. ధరఖాస్తులు చేసుకునేలా అవకాశం కల్పించిందని తెలిపారు. డ్రాయింగ్ తయారు చేసి ఃఖూ దరఖాస్తు దాఖలు చేయుటకు మీ దగ్గరలోని సచివాలయ ప్లానింగ్ సెక్రటరీని సంప్రదించాలని, డ్రాయింగ్ తయారికి ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరము లేదని తెలిపారు. అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం.నగరపాలక సంస్థ పరిధిలో కొంతమంది ఇంటి యజమానులు ఎటువంటి పత్రాలు సమర్పించకుండా పన్నులు మార్చుకున్న, మార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ వెబ్ సైట్ లో మార్పుదల చేసినట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులకు, పిర్యాదు చేశామని తెలిపారు. ఇంటి పన్నులు మార్పుదల చేసిన చేసుకున్న ఇంటి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ కి పిర్యాదు చేశామని తెలిపారు. వెబ్ సైట్ లో పేర్లు మార్చిన సిబ్బంది పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బిపిఎస్, ఎల్.ఆర్.ఎస్. ధరఖాస్తుల నమోదు, మార్కెట్ లో అనదికారిక వసూళ్లు, ఇంటి పన్నుల మార్పు తదితరాలకు సిబ్బంది ఎవరైనా నగదు అడిగినా, నగరపాలక సంస్థ లోశాఖపరమైన సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 0877- 2256766, 9000822909 ను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

## బాల్య వివాహాలు జరిపితే చట్ట పరమైన చర్యలు తప్పవు

శ్రీకాళహస్తి మునిసిపల్ మీటింగ్ నందు మహిళాభి వృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మహాశివ రాత్రి ఉత్సవాలలో భాగం గా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి సిడిపిఓ బి.శాంతిదుర్గ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాలవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్స్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. ూఎ గారు మాట్లాడుతూ చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ 1098 ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం ? చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఐసిడిఎస్ విభాగం. తమ తమ అంగన్వాడి కార్యకర్తలతో కలిసి ఇప్పటికే పలు గ్రామాలు పర్యటించి గ్రామస్తులకు బాల్య వివాహాలనిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు.రానున్న మహాశివరాత్రి స్వామిఅమ్మవారి కళ్యాణోత్సవం నాడు ఎక్కడ బాలివివాహాలు జరగకుండా కార్యాచరణ చేపట్టనున్నామన్నారు, పట్టణంలో పలు ప్రాంతాల్లో తమ అంగన్వాడీ సిబ్బందితో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి బాల్య వివాహాలు జరగకుండా నిఘా దృష్టి ఏర్పాటు చేశామని, ఈ మహాశివరాత్రి కళ్యాణోత్సవం సందర్భంగా వివాహాలు చేసుకోదల్చిన నూతన వధూవరులు వారికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తమ వద్దకు తీసుకునివచ్చి నమోదు చేసుకుని అనుమతి పొందవలసిందిగా ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను కోరారు.. ఈ అవగాహన సదస్సు నందు ఓఖీూ అనిల్, ఎంపీడీఓ పెంచల శ్యాం, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి,శ్రీకాళహస్తి 2 టౌన్ ూఎ గౌతమి, సిఐ , మెడికల్ ఆఫీసర్లు శివారెడ్డి, రూపేష్, మెప్మా కోఆర్డినేటర్, ప్రగతి సంస్థ కోటయ్య తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీని సందర్శించిన ఉన్నతాధికారులు

విజయవాడ,, ఫిబ్రవరి 13 ఏపీలో మరో గవర్నమెంట్ హాస్టల్‌లో విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటన కలకలం రేపుతోంది. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం (ఫిబ్రవరి 11న) రాత్రి డార్మెటరీలో విద్యార్థినులు నిద్రిస్తుండగా ఉండగా, కిటికీల ద్వారా లోపలికి వచ్చిన ఎలుకలు వారిపై దాడి చేశాయి. ఏడో తరగతి చదువుతున్న కావూరి కళావతి, మాల్లాది శ్యామల, చిమటా లక్ష్మీప్రసన్న, వి స్నేహ, ఎం. రజిని సహా మొత్తం 12 మంది బాలికలను ఎలుకలు కరిచాయి.ఈ విషయాన్ని బయటకు రానివ్వకుండా అధికారులు తొలుత గోప్యంగా ఉంచడానికి చూశారు. అయితే, గురువారం ఉదయం ఎలుకలు కరిచిన బాధిత బాలికలను చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడంతో విషయం బయటపడింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మార్వో ఎన్. అరవింద్, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, జీసీడీవో విశ్వభారతి వెంటనే కస్తూర్బా గాంధీ స్కూల్ , హాస్టల్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థినుల నుంచి స్టేట్మెంట్ తీసుకోవడంతో పాటు వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారుహాస్టల్లో నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుకలు కరవడం కేజీబీవీలో వసతుల లేకపోవడాన్ని, సిబ్బంది నిర్లక్ష్యాన్ని చూపుతోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ డార్మెటరీ కిటికీలు సరిగా లేకపోవడం వల్లే ఎలుకలు లోపలికి వచ్చాయని విద్యార్థినులు చెబుతున్నారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులకు చికిత్స అందించాల్సిన ఏఎన్ఎం పోస్టు గత ఏడాది నుంచి ఇక్కడ ఖాళీగా ఉంది. అంటే అకస్మాత్తుగా విద్యార్థులు ఏమైనా అస్వస్థతకు గురైనా వారికి త్వరగా చికిత్స అందించే అవకాశం కూడా లేదని విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది సైతం డార్మెటరీలోకి ఇదే విధంగా ఎలుకలు వచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు.ఈ ఘటనపై ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. బాలికలకు చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## శ్రీవారికి భక్తుడిగా మారిన నారాయణ

తిరుపతి,, ఫిబ్రవరి 13 ,దశాబ్దాల కాలంగా మార్క్సిస్ట్ సిద్ధాంతాలను, నాస్తికవాదాన్ని నమ్ముతూ, మతం ఒక మత్తుమందు అన్న కార్ల్ మార్క్స్ మాటలను తు.చ తప్పకుండా పాటించిన సీపీఐ అగ్రనేత డాక్టర్ కె. నారాయణలో అనూహ్య మార్పు కనిపిస్తోంది. కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకోవడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పుడూ హేతువాద దృక్పథంతో దేవుడి ఉనికిని ప్రశ్నించే ఒక కరుడుగట్టిన కమ్యూనిస్టు నేత, స్వయంగా ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటనే చర్చ మొదలైందిగతంలో అనేకసార్లు నారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చినప్పటికీ, వారు దర్శనం చేసుకునే సమయంలో ఆయన ఆలయం వెలుపలే వేచి ఉండేవారు. కానీ, ఈసారి అందుకు భిన్నంగా ఆయన భక్తితో స్వామివారిని దర్శించుకోవడమే కాకుండా, తిరుమల లడ్డూ వివాదంపై కూడా సానుకూలంగా స్పందించారు. లడ్డూ కల్తీ జరిగిందన్నది నిజమని, అయితే దీనిపై కేవలం రాజకీయ ప్రచారం చేయడం కంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. వయసు మళ్లిన తరుణంలో ఆయన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందా లేక ఆధ్యాత్మికత పట్ల సానుకూలత పెరిగిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.నారాయణ ఆధ్యాత్మిక బాట పట్టడంపై బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాల పాటు దేవుడు లేడు అని నమ్మిన సిద్ధాంతం నుంచి, వయసు మళ్లిన తర్వాత అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనే ఆధ్యాత్మిక బాటలోకి రావడం ఒక గొప్ప జ్ఞానోదయం అని ఆయన పేర్కొన్నారు. మార్క్సిస్ట్ గ్రంథాలు చదివినా దొరకని ప్రశాంతత, వేంకటేశ్వరుడి పాదాల చెంత దొరుకుతుందని నారాయణ గ్రహించడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. విష్ణువర్ధన్ రెడ్డి తన విశ్లేషణలో నాస్తికత్వం అనేది కేవలం యవ్వనపు ఆవేశం మాత్రమేనని, వయసు పెరిగే కొద్దీ ఆ పరమాత్ముని ఉనికిని కాదనలేమని ఈ దర్శనం నిరూపిస్తోంది. ఇది కేవలం రాజకీయ మలుపు కాదు, ఆత్మ కనుగొన్న సత్యం అని అభివర్ణించారు. గతంలో గద్దర్, శ్రీశ్రీ, రాహుల్ సాంకృత్యాయన్ వంటి విప్లవ దిగ్గజాలు కూడా చివరి దశలో ఆధ్యాత్మిక లేదా సత్యం వైపు పయనించారని ఆయన గుర్తు చేశారు.

## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం

తిరుపతి,, ఫిబ్రవరి 13 ఏపీలోని చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇరువారం చెక్ పోస్ట్ వద్ద కంటైనర్ అదుపు తప్పి.. కారుపై పడింది. ఈ ఘటనలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. యాదమరి నుంచి చిత్తూరు కు బైక్ పై వస్తున్న యువకుడు నేషనల్ హైవేని క్రాస్ చేసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలోనే.. చెన్నై నుంచి బెంగళూరు వెళ్తున్న కంటైనర్ డ్రైవర్ రోడ్డుకు అడ్డుగా వచ్చిన బైక్ ను తప్పించబోయే ప్రయత్నం చేశాడు. దీంతో కంటైనర్ కాస్త అదుపు తప్పి కారుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దుర్మరణం చెందాడు..సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అనుదీపక్ బెంగళూరు నుంచి గుడిపాల మండలం 190 రామాపురం సొంత గ్రామానికి కారులో వస్తుండగా.. కంటైనర్ దానిపై పడిపోయింది. దీంతో కారును డ్రైవ్ చేస్తున్న అనుదీపక్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించాడు .బెంగళూరులోని విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న అనుదీపక్ గ్రామానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

# ఓట్స్ ను రోజూ తింటున్నారా.. అయితే, ఇది ఖచ్చితంగా తెలుసుకోవాల్సిందే..!!



ఓట్స్. ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలను అందిస్తాయి. ఓట్స్ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఓట్స్‌లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ బి కాంప్లెక్స్, మెగ్నీషియం, జింక్ వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరంలోని అనేక ప్రక్రియలకు అవసరం. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో సహకరిస్తుంది. అయితే, ఓట్స్ ను రోజు తీసుకోవటం మంచిదంటున్న నిపుణులు.. ఎలా తీసుకోవాలో సూచిస్తున్నారు. మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బోహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి. ఓట్స్ లో మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడు తుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో మనం క్యాలరీలను తక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఓట్స్ ను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలా అనేక రకాలుగా ఓట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంగా ఓట్స్ తీసుకోవచ్చు. దీనికి పండ్లు, గింజలు, పాలు లేదా పెరుగు వంటివి కలుపుకోవచ్చు.



# క్యాబేజీ బఠాణీ కర్రీ.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!



చాలా మంది క్యాబేజీ కర్రీని తినేందుకు ఇష్టపడరు. ఇక పిల్లలు అయితే క్యాబేజీ అనగానే నో అని చెబుతుంటారు. అయితే క్యాబేజీ కర్రీని సరైన పద్దతిలో చేస్తే సూపర్ టేస్టీగా ఉంటుంది. ఇక క్యాబేజీ బఠాణీ కర్రీ అయితే టేస్ట్ అద్భుతంగా ఉంటుంది. ఈ రెసిపీ అన్నంతో పాటు చపాతీ, రోటీ దేనిలోకి తిన్నా మంచి రుచికరంగా ఉంటుంది. ఉల్లిపాయలు, వెల్లుల్లి, పచ్చిమిర్చి వంటివి వేయకుండానే రుచి వస్తుంది. మరి ఈ సూపర్ రెసిపీని ఎలా తయారు చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..?క్యాబేజీ బఠాణీ కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. క్యాబేజీ ఒకటి, పచ్చి బఠాణీలు కొన్ని, నూనె తగినంత, సోంపు ఒకటీస్పూన్, పసుపు చిటికెడు, టమాటాలు రెండు లేదా మూడు, ధనియాల పొడి అరటీస్పూన్, జీలక్రర పొడి అరటీస్పూన్, మిరియాల పొడి అరటీస్పూన్, కారం తగినంత, గరంమసాలా చిటికెడు, ఉప్పు రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు కొద్దిగా తీసుకోవాలి.క్యాబేజీ బఠాణీ కర్రీ తయారీ విధానం చూస్తే.. ముందుగా తాజా క్యాబేజీని సన్నగా తరుక్కోవాలి. ఇప్పుడు క్యాబేజీ తురుముని ఒక గిన్నెలోకి తీసుకొని శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత కర్రీలోకి టమాటా ప్యూరీని తయారు చేసుకోవాలి. అందుకోసం మిక్సీ జార్ లో టమాటా ముక్కలు వేసుకొని మెత్తని పేస్ట్?లా మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని నూనె వేయాలి. నూనె వేడెక్కిన తర్వాత సోంపు, పసుపు, టమాటా ప్యూరీ, పచ్చిబఠాణీలు, కొద్దిగా వాటర్ వేసుకొని కలిపి కాసేపు మగ్గించుకోవాలి.ఇప్పుడు ఆ మిశ్రమంలో ధనియాల పొడి, జీలకర్ర పొడి, మిరియాల పొడి, గరంమసాలా ఒక్కొక్కటిగా వేసుకోవాలి. అవన్నీ కలిసేలా కలుపుతూ వేయించుకోవాలి. ఆ తర్వాత క్యాబేజీ తరుగు, రుచికి సరిపడా ఉప్పు వేసి కలుపుకోవాలి. క్యాబేజీ రంగు మారే వరకూ మగ్గించుకోవాలి. చివరగా కొత్తిమీర తరుగు వేసుకుంటే సరి.. సూపర్ టేస్టీ క్యాబేజీ బఠాణీ కర్రీ రెడీ అయినట్టే..

# రెగ్యులర్ గా వాకింగ్ చేస్తున్నారా – అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!



నడక ఆరోగ్యానికి ఎంతో మంచిది. వ్యాయామం చేయలేకపోయినా, పరుగెత్తకపోయినా కొన్ని నిమిషాలు నడిస్తే చాలు. ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. నడక శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మన మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. గుండె జబ్బులు, టైప్ 2 మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీర జీవక్రియను సరి చేస్తుంది. అయితే, రెగ్యులర్ గా వాకింగ్ చేసే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ఇబ్బందులు గుర్తించిన సమయం లో మాత్రం అప్రమత్తం కావాలని హెచ్చరిస్తున్నారు.నడక ప్రతీ రోజు 30 నిమిషాలు చేయటం ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు అందుతాయి. ఈ రెగ్యులర్ వాకింగ్ హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడు తుంది. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బులు, టైప్ 2 మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వాకింగ్ చేయడం చాలా ముఖ్యం. అయితే.. రోజుకు ఎంత సేపు నడవాలి.. ఎంత దూరం నడవాలి అనే అంశాల పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. నిపుణులు మాత్రం ఎవరు ఎంత దూరం నడవాల నేది వారి ఫిట్‌నెస్ స్థాయి, ఆరోగ్య పరిస్థితి, వయస్సుపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. సాధారణంగా రోజుకు 7,000 నుండి 8,000 అడుగులు నడవడం లేదా 8 కిలోమీటర్లు నడవడం ప్రభావవంతంగా ఉంటుంది. 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ నడవడం సాధ్యమే, కానీ ఎక్కువ నడవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు లభించవని స్పష్టం చేస్తున్నారు.



**వాకింగ్ వేళ ఈ జాగ్రత్తలు అవసరం**

అయితే, నడక సమయంలో ఎవరికైనా మోకాలి లేదా వెన్నెముక సమస్యలు ఉంటే, అధికంగా నడవడం ప్రమాదకరం కావచ్చుని అప్రమత్తం చేస్తున్నారు. అలాంటి సందర్భాలలో, మీరు వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. మీరు రోజూ ఎంత వాకింగ్ చేసినా అది ఆరోగ్యకరం గా పేర్కొంటున్నారు. క్రమం తప్పకుండా నడవడం శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది. తీవ్రమైన అనారోగ్యాల నుండి రక్షిస్తుంది. రెగ్యులర్ గా వాకింగ్ చేసే వారు పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని తినాలని సూచిస్తున్నారు. అధిక బరువుతో ఉంటే, బరువును నియంత్రణలో ఉంచడానికి తక్కువ కేలరీల ఆహారం తీసుకోవాలని... క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని చెబుతున్నారు. పుష్కలంగా నీరు తాగాలని.. కండరాలను గాయం నుండి రక్షించుకోవడానికి నడవడానికి ముందు కొంచెం లైట్ స్ట్రెచింగ్ చేయటం అవసరమని సూచిస్తున్నారు. కండరాలు లేదా కీళ్లకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించటం మంచిదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# క్యారెట్, ఆరెంజ్, అల్లం..హెల్త్ షాట్: డైలీ ఓ రెండు గుక్కలు తీసుకుంటే చాలు..!!



ఆరెంజ్, అల్లం కలిపిన 'హెల్త్ షాట్' గురించి చాలామందికి తెలిసుండకపోవచ్చు. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందనేది నిపుణుల మాట. ఇంట్లో తాజాగా తయారు చేసుకునే ఈ జ్యూస్ ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం. క్యారెట్, ఆరెంజ్, పచ్చి అల్లంతో తయారు చేస్తారు. క్యారెట్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ అయిన బీటా–కెరోటిన్‌ను అందిస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఆరెంజ్.. ఆరెజ్..విటమిన్ సీ, ఫ్లేవనాయిడ్స్‌కు గొప్ప వనరు. ఫ్లేవనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన మొక్కల సమ్మేళనాలు. ఇవి గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని హెల్త్‌లైన్ నివేదించింది. క్యారెట్.. క్యారెట్‌లో బీటా–కెరోటిన్ పుష్కలం. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. దీనివల్ల శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అవుతుంది. పచ్చి అల్లం.. పచ్చి అల్లం జింజెరాల్‌ను అందిస్తుంది. ఇది జీర్ణక్రియకు తోడ్పడుతుంది. 'అడ్వాన్సెస్ ఇన్ ఎక్స్‌పెరిమెంటల్ మెడిసిన్ అండ్ బయాలజీ' జర్నల్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం, ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ–ట్యూమర్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఈ మూడింటినీ కలిపి ఇంట్లో తాజాగా తయారుచేసిన జ్యూస్ షాట్‌లు ఆరోగ్యానికి బూస్టర్‌గా పని చేస్తాయని కాలిఫోర్నియాకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథీ ఇన్‌స్టాగ్రామ్‌లో వివరించారు. ఈ షాట్‌ను తయారుచేయడం వలన చాలావరకు ఫైబర్ కంటెంట్ తొలగిపోతుందని, అందువల్ల, దీనిని ఒక ఫంక్షనల్ షాట్‌గా చిన్న భాగాలలో మాత్రమే తీసుకోవాలి. ఎప్పుడూ భోజనానికి ప్రత్యామ్నాయంగా పరిగణించకూడదని వివరించారు. క్యారెట్– ఆరెంజ్– అల్లం షాట్ రెసిపీకి కావలసినవి: చిన్న ముక్కలుగా కోసిన రెండు క్యారెట్‌లు, సగానికి కోసిన ఆరెంజ్, తాజా అల్లం ముక్కలు. తయారీ విధానం: ఈ పదార్థాలను అవసరమైనంత నీటితో జ్యూస్ చేయాలి లేదా బ్లెండ్ చేసి, వడకట్టాలి. ఈ రెసిపీ మూడు నుండి నాలుగు చిన్న షాట్‌లను ఇస్తుంది. ఒక్కొక్కటి సుమారు 30 నుండి 50 మిల్లీ లీటర్లు. ఉంటుంది. ఈ పానీయాన్ని తాజాగా తీసుకోవచ్చు, మూడు రోజుల వరకు రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయవచ్చు. పండ్లు, కూరగాయలు, ప్రొటీన్, ధాన్యాలతో కూడిన సమతుల్య ఆహారంలో నారింజ, అల్లం షాట్‌లను చేర్చడం, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా సహాయపడుతుంది.



# ఉదయాన్నే గోరు వెచ్చని నీటిని తాగుతున్నారా- అయితే, ఇది తెలుసుకవాల్సిందే..!!



గోరు వెచ్చని నీరు శరీరంలో జీవక్రియల పని తీరును మెరుగు చేస్తుంది. చాలా మంది ఉదయం లేచిన వెంటనే గోరు వెచ్చని నీరు తీసుకోవటం అలవాటు. ఆయుర్వేదం ప్రకారం రోజూ మనం గోరు వెచ్చని నీళ్లను తాగటం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. గోరు వెచ్చని నీళ్లను ఉదయం పరగడుపునే తాగితే సహజసిద్ధమైన క్లీన్సర్‌లా పనిచేస్తాయి. ఈ నీళ్లను తాగడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. కిడ్నీలు సైతం శుభ్రంగా మారుతాయి. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్ర పిండాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇదే సమయంలో ఈ నీటిని తీసుకొనే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిపుణులు సూచిస్తున్నారు. గోరు వెచ్చని నీళ్లను తాగడం వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గోరు వెచ్చని నీళ్లను తాగితే మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. తలలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ నీళ్లను సేవించడం గొంతు నొప్పి, గొంతులో మంట, గరగర వంటి సమస్యలు ఉన్నవారు గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో ఎంతో ఉపశమనం లభిస్తుంది. పేగులకు రక్తప్రవాహం పెరుగు తుంది. జీర్ణక్రియ వేగంగా జరుగుతుంది. గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే, 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన నీటిని పొట్ట చలనశీలత కోసం తీసుకోవడం మంచిది. 50 నుండి 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన నీటిని గ్యాస్, ఉబ్బరం, అజీర్తి వంటి లక్షణాలను తగ్గించడానికి తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఇక ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల మనం తీసుకునే అల్పాహారం మరింత సమర్థవంతంగా విచ్ఛినం అవుతుంది. ఆమ్లత్వం తగ్గుతుంది.నిపుణుల సలహాలు ఖాళీ కడుపుతో నీటిని తాగడం వల్ల ప్రేగు కదలికలు ఎక్కువగా ఉంటాయి. దీంతో మలబద్ధకం సమస్య తగ్గుతుంది. గోరువెచ్చని నీటిని తాగడం వల్ల మూత్రపిండాలు వ్యర్థాలను సమర్థవంతంగా బయటకు పంపిస్తాయి. శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. అంతేకాకుండా వేడి



నీటిని తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. అవయవాలకు ఆక్సిజన్ మరింత సమర్థవంతంగా అందుతుంది. వేడి నీటిని తాగడం వల్ల మనం సులభంగా బరువు కూడా తగ్గవచ్చు. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం పెరుగు తుంది. నిల్వ ఉన్న కొవ్వు వేగంగా కరుగుతుంది. క్యాలరీలు ఎక్కువగా ఖర్చు అవుతాయి. అయితే, ఉదయం పూట వేడి నీటిని తాగడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మనం తాగే నీరు 60 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడి లేకుండా చూసుకోవాలి. ఎక్కువ వేడి ఉన్న నీటిని తాగడం వల్ల నాలుక సున్నితమైన పొర దెబ్బతింటుంది. దంతాలపైఉండే ఎనామిల్ కాలక్రమేణా బలహీనపడుతుంది. వేడి నీరు కొందరిలో యాసిడ్ రిఫ్లెక్స్ ను పెంచుతుంది. ఖాళీ కడుపుతో తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తాగడం వల్ల రక్తంలో సోడియం స్థాయిలు పలుచగా అవుతాయి. వెచ్చని నీరు తాగడం వల్ల శరీరానికి, జీర్ణ వ్యవస్థకు మంచిదే అయినప్పటికీ నీటిని తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను కూడా దృష్టిలో ఉంచుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## మహాశివరాత్రి మహోత్సవాలకు కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్‌కు ఆహ్వానం



కందనవోలు న్యూస్ కర్నూలునంద్యాల జిల్లా గడివేముల మండలం గడిగ రేవుల గ్రామంలోని శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానంలో జరగనున్న మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలకు అధికార వర్గాల సమక్షంలో వైభవం చేకూరనుంది. ఈ నెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరిగే మహోత్సవాలకు కర్నూలు రెవెన్యూ డివిజనల్ అధికారి సందీప్ కుమార్‌ను ఆలయ చైర్మన్ బి. చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రహోమాలు, అర్చనలు, గ్రామోత్సవం, స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఉత్సవాల్లో వేలాదిమంది భక్తులు పాల్గొనే అవకాశం ఉండటంతో భద్రత, తాగునీరు, పార్కింగ్, విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతుందని చెప్పారు. ప్రభుత్వ అధికారుల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, యువక సంఘాలు మహోత్సవాల నిర్వహణలో భాగస్వాములవుతున్నట్లు తెలిసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## కర్నూల్ జిల్లా లో మహిళల భద్రతే లక్ష్యం,మహిళల పై జరిగే నేరాలు, నూతన చట్టాల పై అవగాహన,





కందనవోలు న్యూస్ కర్నూలుకర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని గ్రామాలను సందర్శించారు. మహిళల భద్రత, రక్షణ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులకు సైబర్ నేరాలు, శక్తి యాప్, నూతన చట్టాల పై అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు. పోలీస్ సేవల గురించి వివరించారు. వాటికి ఏ విధంగా స్పందించాలో తెలియజేశారు.

## సెపక్ తక్ర క్రీడాకారునికి ఘన సన్మానం..



కందనవోలు న్యూస్:భారత జాతీయ సెపక్ తక్రా జట్టుకు నాయకత్వం వహిస్తూ శ్రీలంకలో ఈనెల 7 8 9 మూడు రోజులు జరిగిన అంతర్జాతీయ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన కురువ మధును ఘనంగా సన్మానించిన ఆలూరు నియోజకవర్గ మదాసి మదారి కురువ సంఘం నాయకులు ఆలూరు తాలూకా గౌరవ అధ్యక్షుడు రంగన్న, కన్వీనర్ కౌడికే రాజు, ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య, సీనియర్ నాయకుడు రామ మోహన్, నీలకంఠారెడ్డి ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువత చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కురువ మధు విజయం దేశానికి గర్వకారణమే కాకుండా, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రీడలకు సరైన ప్రోత్సాహం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో భారతీయ యువత మరిన్ని విజయాలు సాధిస్తారని వీరు తెలిపారు..

## కర్నూలు నగరంలోని ఉస్మానియా కాలేజీలో వక్ఫ్ బోర్డు చట్టాలపై అవగాహన సదస్సు:- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ భాష





కందనవోలు న్యూస్ కర్నూలు నగరంలోని ఉస్మానియా కాలేజీలో వక్ఫ్ బోర్డు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ భాష వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. వక్ఫ్ ఆస్తులు సమాజానికి అమూల్యమైనవని, వాటి సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందన్నారు.వక్ఫ్ చట్టాల నిబంధనలు, ముతవల్లీల బాధ్యతలు, తాజా సవరణలు తదితర అంశాలపై న్యాయ నిపుణులు సమగ్రంగా వివరించారు. వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చట్టాలపై స్పష్టమైన అవగాహన అవసరమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, మత పెద్దలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సదస్సు ద్వారా వక్ఫ్ చట్టాలపై అవగాహన పెరిగిందని పాల్గొన్న వారు తెలిపారు.

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు.....

**శివరాత్రి బందోబస్తుకు వచ్చిన అధికారులతో సమావేశం ఏర్పాటు...**

**భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చర్యలు....**

**మ్యాప్ ఆధారంగా బందోబస్తులో చేయవలసిన విధులపై సవివరంగా తెలియజేసిన జిల్లా ఎస్పీ.... జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ....**





కందనవోలు శ్రీశైలం....నంద్యాల జిల్లాలోని మహా పుణ్యక్షేత్రం మరియు పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం నందు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుచున్న నేపథ్యంలో ప్రజల (భక్తుల)భద్రత, రక్షణను దృష్టిలో ఉంచుకుని సుమారు 1782 మంది అధికారులు సిబ్బందిచే ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అడిషనల్ ఎస్పీ మరియు డిఎస్పీలతో నేడు శ్రీశైలం పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ బందోబస్తును 10 సెక్టార్లుగా విభజించడం జరిగిందని ప్రతి సెక్టార్ గురించిన వివరాలను మ్యాప్ లో చూపిస్తూ చేయవలసిన విధులపై సవివరంగా తెలియజేయడం జరిగింది. అధికారులుసిబ్బంది వివరాలు కర్నూలు, అనంతపురం, అన్నమయ్య, కడప జిల్లాల నుండి సుమారు1614 మంది సివిల్ పోలీస్ అధికారులు సిబ్బంది.ఏఎస్పి లు-11,డి.ఎస్.పి లు-24సీఐ లు-78ఎస్సై లు-132ఏఎస్ఐ/హెచ్ సిలు-303పిసిలు-568 డబ్ల్యూ పిసి లు -88హెచ్ జిలు-- 386 డబ్ల్యూహెచ్‌జి లు -30 1614 మందిని నియమించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ మరియు ఆర్మ్‌డురిజర్వ్ సిబ్బంది (ఏ ఆర్) 34 మంది సిబ్బందితోపాటు 3 ఆర్ ఎస్ ఐ లు ఉన్నారు.స్పెషల్ పార్టీలు 03 అనగా సిబ్బంది24మందిసిబ్బందితోపాటు03 మంది నియమించడం జరిగింది.బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతరం కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది.సిబ్బంది మరియు అధికారులు భక్తులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి మార్గ నిర్దేశం చేయాలి. లడ్డు కౌంటర్ల వద్ద క్యూలైన్లో భక్తులు స్వామివారి ప్రసాదం స్వీకరించేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. వాహనాల రద్దీ పెరుగుతూ ఉండడం వలన ట్రాఫిక్ అధికారులు వారి సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా ఉంచకుండా పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే నిలుపుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించడం జరిగింది.

## జాతీయ కిసాన్ జాగృతి యాత్రకు కిసాన్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు





కందనవోలు న్యూస్ కర్నూలుజాతీయ కిసాన్ జాగృతి యాత్రకు కిసాన్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి తెలియజేశారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్టియు భవన్ లో జరిగిన అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర ఫిబ్రవరి 7న ప్రారంభమై కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దేశ వ్యాప్తంగా 40 రోజులు చేపట్టి మార్చి 19న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో ముగింపు సభ ఉంటుందని ఈ యాత్రలో కేరళ తమిళనాడు కర్ణాటక ఢిల్లీ పంజాబ్ హర్యానా రాష్ట్రాల నుంచి జాతీయ రైతు సంఘం నాయకులు ఈ యాత్రలో రావడం జరుగుతుంది ఢిల్లీలో రైతు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున సంయుక్త కిసాన్ మోర్చా 525 సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతు ఉద్యమం 13 నెలలు జరిగింది ఆ ఉద్యమంలో జాతీయ రైతు నాయకులు జల్దీర్ సింగ్ జలేవాల 130 రోజులు నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా బిజెపి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చింది. మరల బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడచిన రైతు సమస్యలు అమలు చేయని కారణంగా అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టవలసి వచ్చింది ప్రధాన డిమాండ్లు వ్యవసాయ రంగానికి డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైతుల పండించిన అన్ని రకాల పంటలకు సి2+50 శాతం గిట్టుబాటు ధరలు కల్పించి ఆ ధరలను చట్టబద్ధం చేయాలని 2023 విద్యుత్ సవరణ చట్టాలను రద్దుచేసి ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని 2025 విత్తన చట్టాన్ని రద్దు చేయాలని విబి జీ రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టడం జరుగుతుందని సూర్యప్రకాశ్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ జగ్జిత్ సింగ్ దళివాల, రాజస్థాన్ ఇందర్జిత్ ఫన్నీ వాళ, హర్యానా అభినయ కోహర్, మధ్యప్రదేశ్ అరుణ్ పటేల్, పంజాబ్ సోను అలోక్, కర్ణాటక నాగరాజ్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన మధుకి యుటిఎఫ్ బృందం సన్మానం..





కందనవోలు న్యూస్:ఆలూరు మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానంఆలూరు మండల యుటిఎఫ్ నాయకులు దేశానికే గర్వకారణంగా నిలిచిన, దక్షిణాసియా సెపక్ తక్రా పోటీల్లో బంగారు పతకం సాధించిన యువకుడు మధుని ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు ఖాసిం, సురేష్ బాబు, జగదీష్, బసవరాజు, సుధాశేఖర్ తదితరులు పాల్గొన్నారు వీరు మాట్లాడుతూ చిన్న తనం నుండే సెపక్ తక్ర క్రీడపై మధు ప్రగాఢ ఆసక్తి చూపి, కఠిన సాధనతో ఈ స్థాయికి చేరుకోవడం గొప్ప ప్రేరణ. మధు సాధించిన స్వర్ణం చరిత్రలో నిలిచిపోతుంది. ఆయనను ఆదర్శంగా తీసుకుని, విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలి," అని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోవిందప్ప పాల్గొని"ప్రతిభ ఎక్కడున్నా గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యత, అని తెలిపారు.ఈకార్యక్రమంలోఖాసిం, సురేష్ బాబు, జగదీష్, బసవరాజు, సుధాశేఖర్, సామన్న, మంగయ్య,షేక్షారావు, పార్థసారథి,చిన్నబాబు, రామాంజనేయులు, వీరేశ్, రవీంద్ర, సంజయ్, ప్రసాద్, శీను, రవి, మరియు రిటైర్డ్ ఉపాధ్యాయుడు గోవిందప్ప పలువురు పాల్గొన్నారు..

## అవుట్‌సోర్సింగ్ మరియు ప్రవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బు వసూలు చేసిన ముద్దాయి అరెస్టు

కందనవోలు న్యూస్ కర్నూలుకర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డి.ఎస్.పి జె బాబు ప్రసాద్ పర్యవేక్షణలో డి.ఎస్.పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కర్నూల్ నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో అవుట్ సోర్సింగ్ మరియు ప్రవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బు వసూలు చేసిన ముద్దాయి నీ అరెస్టు చేశారు. ముద్దాయి ఊటూపల్లి మహేంద్ర బాబు ఏ మహేంద్ర, వయస్సు (38) తండ్రి పేరు ఊతుపల్లి వెంకటరమణ, సొంత ఊరు కొత్తపల్లి, కేవి పల్లి, కంభంవారిపల్లే, చిత్తూర్, ఆంధ్ర ప్రదేశ్, పిన్ కోడ్-517213. ప్రస్తుతము నేను కేటి రోడ్ (కపిలతీర్థం రోడ్), వరదరాజుల నగర్, తిరుపతి టౌన, ముద్దాయి ఆంధ్రజ్యోతి, సాక్షి, ఈనాడు తెలుగు దినపత్రికలలో యాడ్ డిపార్ట్మెంట్ నందు పనిచేసి, తరువాత తిరుపతిలో "అమరావతి బి ఎన్ పేరుతో స్థానిక టి వి కేబుల్ నెట్వర్క్ పెట్టుకుని జీవనము చేస్తు, దినపత్రికలలో యాడ్స్ డిపార్ట్మెంట్ నందు పనిచేసే సమయములో దిన పత్రికలలో ప్రైవేట్ బిజినెస్ వాళ్ళు వారి కంపెనీ లేదా ఆఫీసులలో పనిచేయుటకు వాంటెడ్ అని యాడ్ లను చూసి అందులో ఉన్న ఫోన్ నంబర్లకు ఫోన్ చేసి, వారితో నేరుగా మాట్లాడి, వారికి ఎంత మంది అవసరము అని తెలుసుకుని, వారి అవసరానికి తగ్గట్లు కొంత మందిని సర్దుబాటు చేసి "అమరావతి బి ఎన్ పేరుతో ఆర్డర్ కాపీలను తయారు చేసి వారి ఆఫీసు ఈమెయిల్ కు పంపేవాడు. ఆ విదంగా ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిచ్చినందుకు కొంత డబ్బులు కమిషన్ గా తీసుకొనేవాడు, తర్వాత ముద్దాయి ఇంకా కొందరితో కలసి, "మోసపూరితంగా అధికంగా డబ్బులు సంపాదించాలీ అనే ఉద్దేశ్యముతో, కోర్టు నందు ఆవు సోర్సింగ్, ప్రవేటు ఉద్యోగాలు ఇప్పిస్తానని ప్రజలను మభ్యపెట్టి, నమ్మించి, ఒక్కొక్క ఉద్యోగానికి ఒక లక్ష నుండి 1.50 లక్ష వసూలు చేసుకొనేవాడు. అలాగే ముద్దాయి అనపురం జిల్లాకు చెందిన బాబయ్య, నంద్యాల టౌన్ కు చెందిన కందుకూరి శంకర్ నారాయణ గుప్తా, అనే వ్యక్తులను మోసం చేసి, కందుకూరి శంకర్ నారాయణ గుప్తా ఆమె వ్యక్తికి నకిలీ ఉద్యోగ నియామక ఉత్తర్వు తయారు చేసి, పంపినాడు. ఇంకా కొంత మంది ఈ నేరము చేయడములో భాగంగా ఉన్నారు. అంతే గాక 2024 సం.. లో ముద్దాయి ఇంకా కొందరు తిరుపతిలోని శివజ్యోతి నగర్ కు చెందిన గుర్రంకొండ బాబు అనే వ్యక్తికి, "ఎం/ఎస్ ట్రస్ట్రన్నాఘ ప్రాజెక్ట్స్ ప్రవేట్ లిమిటెడ్" నందు డబ్బులు ఇన్వెస్ట్ చేస్తే "సెల్ టవర్స్ మెయింటెన్స్ చేసే కాంట్రాక్ట్ ఇప్పిస్తాను అని చెప్పి, సుమారుగా రెండు కోట్ల వరకు విశాఖపట్నము. ఢిల్లీకి చెందిన వారి బ్యాంకు అక్కౌంట్ లో వేయించి, తరువాత అతనికి సెల్ టవర్స్ మెయింటెన్స్ కాంట్రాక్ట్ ఇప్పించకొండా, మోసము చేసినందున ముద్దాయి ఇంకా కొంత మంది మీద తిరుపతి లోని అలిపిరి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు అయింది. ముద్దాయి ఈ దినము అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడము జరిగిందన్నారు. కావున ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు కర్నూలు డి.ఎస్.పి జే బాబు ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ నాగరాజారావు, టూ టౌన్ ఐ డబ్ల్యూఓ రంగముని ఉన్నారు.



## ఈట్ స్ట్రీట్ పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి ఫిబ్రవరి 13 కందనవోలు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయ మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. ఈట్ స్ట్రీట్ ప్లాన్, వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల భారత ప్రభుత్వ నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో నీటి కొళాయి, షింక్, విద్యుత్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. వాహనాలు పార్క్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ప్లే జోన్, వాటర్ పౌంటైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పనులను వేగంగా పూర్తి చేసి, ఈట్ స్ట్రీట్ లోని షాపులను బహిరంగ వేలం ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి.ఈ.వెంకట ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం లో మెరుగైన 108 సేవలు అందిస్తాము, థాంక్ యు సీఎం సార్, భవ్య కంపెనీ,




కోసిగి (కందన వోలు న్యూస్) 108 అంబులెన్స్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న, ఈ యం టి, పైలెట్ల,కు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబులెన్స్ ఉద్యోగులకు జీతంతో పాటు అదనంగా నెలకో 2000 రూపాయలు ఇవ్వనుంది. దీంతోపాటు 5,10, సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి స్లాబ్ అప్గ్రేడేషన్, ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధి అసలు బాటు కల్పించింది, దీంతో 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ధ్యాంక్యూ సీఎం సార్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. కాంట్రాక్టు యూనియన్ సంఘం ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ, సంఘాలు,ధ్యాంక్యూ సీఎం సార్, మరియు భవ్య హెల్త్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్, వారికీ ఈ యం టి లు, పైలెట్లు ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధినిర్వహణలో మరింత బాధ్య యుతంగా సేవలందిస్తామని, ప్రభుత్వానికి భవ్య కంపెనీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఉద్యోగులు వరసాని రామకృష్ణ, జగదీష్,శాంతమూర్తి, దేవేంద్ర, హరి, తదితరులు పాల్గొన్నారు

## మద్యానికి బానిసై అనారోగ్యంతో మృతి చెందిన తెలుగు శివ

కందనవోలు న్యూస్ గూడూరు:గూడూరు పట్టణంలోని తెలుగు వీధికి చెందిన తెలుగు శివ (32) మద్యానికి బానిసై అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది. మృతులు తెలుగు శివకు, భార్య మమత, కూతురు, గీత, 7.కుమారుడు రిషితు,3. సంతానం ఉన్నారు. మద్యానికి బానిస కావడం వలన అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రభుత్వం తగు సహాయం చేయాలని తెలుగు వీధి ప్రజ లు కుటుంబ సభ్యులు కోరుచున్నారు అలాగే ఈ విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకోవెల్లాలని, తెలుగు కొండలయ్య, తెలుగు గంగాధర్, తెలుగు మద్దిలేటి, రాముడు, రేవుల వెంకటేష్, కృష్ణ, మద్దిలేటి, రంగడు, కోరడమైనది. మృతుడు శివ తల్లిదండ్రులు ఉమాపతి, మద్దమ్మ, ప్రభుత్వం నకిలీ మద్యాన్ని అరికట్టాలని అరికట్టకపోతే ఇలాంటివి మరణాలు చాలా జరుగుతాయని తెలిపారు



## ఒక నిర్ణయం – ఒక శస్త్రచికిత్స తల్లి–బిడ్డల ప్రాణాలు కాపాడింది, కర్నూల్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స విజయవంతం

కందనవోలు న్యూస్ కర్నూలు సాధారణ గర్భధారణ అల్ట్రాసౌండ్ పరీక్షలో ఊహించని విషయం బయటపడింది. లక్షణాలు ఏవీ లేకపోయినాగర్భిణి కిడ్నీలో 4 సెంటీమీటర్ల పరిమాణంలో పెద్ద రాయి ఉన్నట్టు గుర్తించారు. నొప్పి, జ్వరం, మూత్ర సంబంధిత సమస్యలు లేకపోయినా రాయి పరిమాణం పెద్దగా ఉండటంతో, భద్రతా చర్యగా గర్భధారణ నిలిపివేయాలన్న సూచనను ఇతరత్రా ఆసుపత్రిలో కుటుంబానికి ఇచ్చారు. అయితే స్పష్టమైన, శాస్త్రీయ ఆధారాలతో కూడిన వైద్యాభిప్రాయం కోసం కుటుంబ సభ్యులు కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలోని సీనియర్ యూరాలజిస్ట్ డా. వై. మనోజ్ కుమార్, సంప్రదించారు. సమగ్ర పరీక్షల అనంతరం, లక్షణాలు లేని కిడ్నీ రాయి ఉన్నంత మాత్రాన గర్భధారణను నిలిపివేయాల్సిన అవసరం లేదని, తల్లి?బిడ్డ ఆరోగ్య స్థితి నిలకడగా ఉన్నప్పుడు తక్షణ శస్త్రచికిత్స కూడా అవసరం లేదని ఆయన వివరించారు. వైద్య మార్గదర్శకాలకు అనుగుణంగా, గర్భధారణను కొనసాగిస్తూ క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, కీలక దశలో అనవసర వాటిని నివారించాలన్న సూచన ఇచ్చారు. ఈ నిర్ణయంలో తల్లి భద్రతతో పాటు బిడ్డ శ్రేయస్సే ప్రధాన లక్ష్యమని తెలిపారు.నిరంతర పర్యవేక్షణతో గర్భధారణ ఎటువంటి సమస్యలు లేకుండా కొనసాగి, ఆమె ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం, తల్లికి వైద్యపరంగా అత్యంత సురక్షితమైన సమయంలో కిడ్నీ రాయి చికిత్సను ప్రణాళికాబద్ధంగా చేపట్టాం.ప్రసవం జరిగిన రెండు నెలల తర్వాత, పర్క్యూటేనియస్ నెఫ్రోలిథోటమీ (పిసిఎన్ఎల్) అనే అత్యాధునిక, మినిమల్ ఇన్వేసివ్ ఎండోస్కోపిక్ శస్త్రచికిత్స ద్వారా 4 సెంటీమీటర్ల కిడ్నీ రాయిని పూర్తిగా తొలగించారు. ఈ చికిత్సలో రెండు కిడ్నీల పనితీరు పూర్తిగా కాపాడబడింది. ప్రతి వైద్య నిర్ధారణకు తక్షణ చర్యే సరైనదని భావించకూడదు. కొన్నిసార్లు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడమే ఉత్తమ చికిత్స అవుతుంది," అని డా. మనోజ్ కుమార్ తెలిపారు. ఈ ఘటన, సమయోచితమైన వైద్య నిర్ణయం మరియు సరిగ్గా ప్రణాళిక చేసిన శస్త్రచికిత్స ద్వారా తల్లి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, బిడ్డ భవిష్యత్తును కూడా సురక్షితంగా నిలబెట్టవచ్చని చాటిచెప్పుతోంది

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**16.3.26 తేదీ నుండి 28.3.26 ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ పబ్లిక్ పరీక్షలు (పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పటిష్టమైన భద్రతా చర్యలు మధ్య నిర్వహించాలి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల లో ఉంటుందిడిఆర్ఓ కే మోహన్ కుమార్**





కందనవోలు,చిత్తూరు, ఫిబ్రవరి 13:ఫిబ్రవరి మరియు మార్చి నెలల్లో నిర్వహించబడనున్న( ఓపెన్ స్కూల్ ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్,) రెగ్యులర్ ఇంటర్మీడియట్ ( బిప్షవనీఈఎ) పరీక్షల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించి, పరీక్షలు సజావుగా మరియు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిఆర్ఓ కే మోహన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోనిడిఆర్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరములో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల పైన మరియు (ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు మరియు ఇంటర్మీడియట్) పరీక్షల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ ం.రఘుపతి, డీఈవో రాజేంద్రప్రసాద్ డీఎస్పీ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఫిబ్రవరి 23 తేదీ నుండి మార్చి 24 తేదీ వరకు ఇంటర్మీడియట్ రెగ్యులర్ బిప్షవనీఈఎ పరీక్షలు జిల్లాలో వివిధ కళాశాలలో,50 పరీక్ష కేంద్రాలలో సుమారు 29279విద్యార్థులు బిప్షవనీఈఎ పరీక్షలు హాజరుకానున్నారని తెలిపారు,రెవెన్యూ ఒ పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వార్డులు బృందాలను ఏర్పాటు చేసుకోవాలి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ (ఃఔూ) అమలులో ఉంటుంది. సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయబడతాయి. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను పర్యవేక్షించాలి. పరీక్షలకు సంబంధించి పుకార్లు పుట్టించే వారిపై మరియు అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు విద్యార్థుల కోసం అవసరమైన ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారువైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఏఎన్ఎం/నర్సుల నియామకం చేపట్టాలివిద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు (ఉదయం 8:00 – 1:00) అఅ కెమెరాల పనితీరు కోసం నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలి??పిల్లలకు సూచన:× విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 8:30 నుండి 9:00 వరకు మాత్రమే అనుమతించబడతారు, 9 గంటలనుండి ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించరు. × సెల్ ఫోన్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతించబడవు.పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు ఆదేశించారు.ఓపెన్ స్కూల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లాలో సుమారుగా ాూూ ఓపెన్ స్కూల్ కు సుమారు 1063మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు, జిల్లాలో చిత్తూరు, జీడి నెల్లూరు, కుప్పం, నగిరి, పుంగనూరు, పలమనేర్ నియోజకవర్గాలలో 19 పరీక్ష కేంద్రాలలో మార్చి 16వ తేదీ నుండి మార్చి 28 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు గాను 13 పరీక్ష కేంద్రాలలో సుమారు 2528 అభ్యర్థులు పరీక్షల హాజరుకానున్నారు, మార్చి రెండో తేదీ నుండి మార్చి 13వ తేదీ వరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు పరీక్షా కేంద్రాలలో తాగునీరు, ప్రథమ చికిత్స, ఏర్పాట్లు విద్యుత్తు, బెంచులు వంటి కనీస సౌకర్యాలు అందు బాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు. పోలీసు, రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో, ఫ్లేయింగ్ స్కార్డులు, ప్రత్యేక స్కార్డులు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్ లన్ని మూసివేయాలని పరీక్ష పత్రాలు భద్రత మరియు అవసరమైన సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు, పరీక్ష సమయంలో సంబంధిత ఆర్డిఓలు పర్యవేక్షణలో తనిఖీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో, వైద్య శాఖ సిబ్బంది మురళి, ఏపీ ట్రాన్స్కో మహమ్మద్, పోస్టల్ సిబ్బంది ఏ భాస్కర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ.శే, దామోదరం సంజీవయ్య 105వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి,:- దళిత జే.ఏ.సీ,





కందనవోలు న్యూస్ కర్నూలుజిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగే మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ,శే, దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయగలరని కర్నూలు జిల్లా దళిత జేఏసీ పిలుపునిచ్చింది మొదట కర్నూలు జిల్లా దళిత జేఏసీ జిల్లా అధికారులతో చర్చించి దళిత ముఖ్యమంత్రి అయిన దామోదరం సంజీవయ్య వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరడమైనది అందుకు జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు కర్నూలు జిల్లా దళిత జేఏసీ చైర్మన్ నాయకులు సోమ సుందరం మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు మరియు ప్రజా సంఘాలు పాల్గొంటారని తెలిపారు కలెక్టర్ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి తదనంతరం కర్నూలు కలెక్టర్ కార్యాలయం నుండి నంద్యాల చెక్పోస్ట్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్టు కర్నూలు దళిత జేఏసీ చైర్మన్ నాయకల్లు సోమ సుందరం మాదిగ తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ చైర్మన్ నాయకలు సోమ సుందరంతో పాటు దళిత నాయకులు జయ కుమార్ (విన్సెంట్) మాదిగ, ముప్పసాని సుధాకర్ మాదిగ, ఎం. రాజు మాదిగ, ప్రసాద్ మాదిగ, సిద్దయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, శ్రీరాములు మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పోగు కళావతి, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బండారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతోనే విద్యలో రాణింపు విద్యావేత్త గార్తి వెంకట్





అనంతపురము, ఆగష్టు 12 :ఆరోగ్యవంతమైన పిల్లలే విద్యలో రాణించగలరని ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి అన్నారు. నులిపురుగుల నివారణతోనే పిల్లలకు మెరుగైన ఆరోగ్యం సాధ్యమన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి. గౌరీ, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఇతర కార్యకర్తలు శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా హెడ్మాష్టర్ గొర్తి వెంకట్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గోర్లు పెరగకుండా కత్తిరించాలని, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవాలని, మలమూత్ర విసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకునే విధానం నేర్పించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే రక్తహీనత, మతిమరుపు లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. తినే ఆహారాలపై మూతలు ఉంచాలని, రోడ్ల వెంట అపరిశుభ్రమైన పదార్థాలు తినకూడదని తెలిపారు. అల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మాత్రలను పంపిణీ చేశామన్నారు. 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు ఆరోగ్య పరిరక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## పిల్లల కోసం ఒక ఆహ్లాదకరమైన అభ్యాస అనుభవం: ఏఎమ్ఓ మాధవి లత



కందనవోలు న్యూస్ గడివేముల స్థానిక ఎంఈఓ కార్యాలయంలో జాదూ ఈ పిటారా పంపిణీ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షణ కార్యక్రమంలో ఏ,ఎమ్,ఓ, మాధవి లత మాట్లాడుతూ 3 నుండి 8 సంవత్సరాలమధ్యవయసు గల పిల్లల కోసం బొమ్మలు, పోస్టర్లు వర్క్, షీట్లు కథల, పుస్తకాలు కథల, ఇందులో ఉంటాయని జాదూ ఈ పిటారా అనే మ్యాజిక్ బాక్స్ నందలి వస్తువుల ద్వారా, ఆడుతూ పాడుతూ చదువును కొనసాగించవచ్చని, ఇందులో ఉన్న మెటీరియల్ వల్ల పిల్లలు ఆసక్తితో చదువు నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఈ మ్యాజిక్ బాక్స్ వల్ల పుస్తకాల భారం లేకుండా బొమ్మలు, కథలు, మరియు ఆటల ద్వారా పిల్లలకు అక్షరాలు, అంకెలు నేర్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు సిఆర్ఎంటి లు పాల్గొన్నారు.

## సంత మార్కెట్ దుకాణాలకు అద్దెలు తగ్గించాలి..భద్రత కల్పించాలి..

కందనవోలు న్యూస్:ఆలూరు పట్టణం లోని సంత మార్కెట్ లో ఉన్న షాప్స్ కు అద్దె 40 శాతం తగ్గించి మరో రెండేళ్లు పొడిగించాలని కోరుతూ శుక్రవారం చిరు వ్యాపారులు డిప్యూటీ ఎంపిడివో అరుణ్ రషీద్ ను,పంచాయతీ కార్యదర్శి జిలానీ ను కలసి విన్నతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూనవంబర్ 2024 లో షాప్స్ కు వేలం పాటలు నిర్వహించి 2025 జనవరి లో దుకాణాలు కేటాయించగా అక్కడ సరైన భద్రత లేకపోగా వ్యాపారాలు కూడా జరిగే ప్రాంతం కాకపోవడం తో అందులో చేరలేదన్నారు.దీంతో తాము చెల్లించిన డిపాజిట్ లు అద్దెకు జమచేశారన్నారు.గడువు ముగియడం తో అద్దెలు 40 శాతం తగ్గింపు చేసి బస్టాండ్ లో ఉన్న పళ్ళ,కూరగాయల వ్యాపారులను,చికెన్,మటన్ దుకాణాలను సంత మార్కెట్ లోకి తరలిస్తే వ్యాపారాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కోరారు..ఉన్నత అధికార్ల దృష్టికి సమస్యను తీసుకెళ్లి అద్దె లో తగ్గింపు కోసం ప్రయత్నిస్తామని కార్యాదర్శి జిలానీ తెలిపారు .కార్యక్రమం లో వ్యాపారస్తులు భీమా,మీరా,మహేంద్ర,ఖాదర్, చిన్న,భాష,వైసిపి నేత రాజు పాల్గొన్నారు.,



EDITOR , PUBLISHER, & OWNER : K.SRINIVASULU, PRINTED UTTEJITHA PRINTERS, 46 801/U2, BUDHAWARAPETA, KURNOOL- 518 002. A.P.
PUBLISHED FROM H.NO. 91/4-31-3-1B BALAJI NAGAR, KURNOOL. E-MAIL : VOICEKANDANAVOLU@GMAIL.COM, 518006, A.P. REG : APTEL/RNI/2019/77460